


రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

కర్నూలు కలెక్టరేట్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు.

నిధులు.. నీరు...!

వైసీపీ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్వహణను గాలికొదిలేశారు. ప్రాజెక్టుల నిర్మాణాలను అటకెక్కించారు. కాలువల లైనింగ్ దెబ్బతింది. పంట చేలకు సాగునీరు అందించే పంట కాలువలు అధ్వానంగా మారాయి. మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వం రావడం.. తొమ్మిదేళ్ల తరువాత సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడంతో కాలువల నిర్వహణ, ప్రాజెక్టుల నిర్మాణాలపై రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. మార్చి 3న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2025-26 సంపూర్ణ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ మేరకు ఇప్పటికే శాఖలవారీగా బడ్జెట్ కేటాయింపులపై కసరత్తు చేస్తున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో వివిధ ప్రాజెక్టులు, కాల్వల నిర్వహణ కోసం రూ.924 కోట్లు, హంద్రీనీవా, గాలేరు-నగరి, ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టుకు మరో రూ.2,340 కోట్లు నిధులు కావాలని జలవన రుల శాఖ ఇంజనీర్లు ప్రతిపాదనలు పంపారు. కరువు.. వలసల నివారణే లక్ష్యంగా చేపట్టిన వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టుల నిర్మాణం ప్రశ్నార్థకమేనా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అరకొర నిధులు కోరడమే ఇందుకు ప్రధాన కారణం. బడ్జెట్ ప్రతిపాదన వివరాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.



అసంపూర్తిగా గాజులదిన్నె జలాశయం సామర్థ్యం పెంపు పనులు



- సాగునీటి వనరుల నిర్వహణ గాలికొదిలేసిన జగన్
- అధ్వానంగా కాలువలు.. దెబ్బతిన్న లైనింగ్
- టీడీపీ కూటమి రాకతో రైతుల్లో ఆశలు
- మార్చి 3న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న ఆర్థిక మంత్రి పయ్యావుల
- ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులకు రూ.924 కోట్లు అవసరం
- హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు రూ.2,340 కోట్లు
- ప్రతిపాదనలు పంపిన జలవనరుల ఇంజనీర్లు
- వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ ఈ బడ్జెట్‌లో లేనట్లేనా..?

కర్నూలు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ జిల్లాలకు సాగు, తాగునీరు అందించే హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు-నగరి, తెలుగుగంగ.. వంటి ప్రాజెక్టులకు సాగు, తాగునీరు కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచే మళ్లించాలి. జలవనరుల హబ్‌గా పేరుగాంచిన ఉమ్మడి కర్నూలు జిల్లాలో వివిధ ప్రాజెక్టులు నిర్వహణను గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో గాలికొదిలేశారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో భారీ, మధ్యతరహా, చిన్నతరహా ప్రాజెక్టు పరిధిలో దాదాపుగా 9.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉంది. జలాశయాల నుంచి పొలాలకు సాగునీరు చేరాలంటే కాల్వలు ఎంతో కీలకం.. ఆ కాలువలు రైతన్నల జీవనాడులు. కేసీ కాలువ, గాజులదిన్నె ప్రాజెక్టు, తుంగభద్ర దిగువ కాలువ, గురురాఘవేంద్ర ప్రాజెక్టు, తెలుగుగంగ కాలువ, సిద్ధాపురం ఎత్తిపోతల పథకం, ఎస్‌ఆర్‌బీసీ.. వంటి నీటివరులు గత వైసీపీ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. జూన్ 12న సీఎం చంద్రబాబు సారథ్యంలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరాక కాలువ నిర్వహణపై దృష్టి సారించారు. తక్షణ మరమ్మతులకు అవసరమైన నిధులు ఇచ్చారు. ఈ నెల 24 నుంచి 2025-26 బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులపై కసరత్తు చేస్తున్నారు. రాయలసీమ జిల్లా నుంచి ఏ ప్రాజెక్టుకు ఎంత నిధులు కావాల్సి ఉందో ప్రతిపాదనలు కోరారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రాజెక్ట్స్ సీఈ కబీర్‌బాషా సహా హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు మరో 2,340 కోట్లు ఇవ్వాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఫైనాన్స్ మినిస్టర్ పయ్యావుల కేశవ్ కరువు జిల్లాపై ఏ మేరకు కరుణ చూపుతారో వేచి చూడాలి.



కేసీ కాలువ దుస్థితి

రూ.924 కోట్ల నిధులు ఇవ్వండి

కర్నూలు, నంద్యాల జిల్లాల్లో వివిధ ప్రాజెక్టు కింద సుమారు 9.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందాల్సి ఉంది. ప్రాజెక్టులు, కాలువలు నిర్వహణ, సిబ్బంది జీతాలు, విద్యుత్ బిల్లులు, ఇతర నిర్వహణ ఖర్చులు సహా కొత్త ప్రాజెక్టుల నిర్మాణాలకు రూ.924 కోట్లు నిధులు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించారు. వాస్తవంగా రూ.1,200 కోట్లు అవసరమని ప్రతిపాదించారు. ఈఎన్‌సీ నుంచి వచ్చిన సూచనల మేరకు రూ.924 కోట్లకు తగ్గించారు. అందులో ఇంజనీర్లు, సిబ్బంది జీతాలు, విద్యుత్ బిల్లులు, ఇతర ఖర్చులకే రూ.250 కోట్లు అవసరం ఉంది. రూ.674 కోట్లు మాత్రమే కాలువలు, ప్రాజెక్టు నిర్వహణ కోసం అడిగారు. శ్రీశైలం ప్రాజెక్టుకు రూ.55 కోట్లు, టీబీపీ ఎల్లెల్సీ, వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ హెడ్ ఆఫ్ అకౌంట్ కింద రూ.250 కోట్లు, కేసీ కెనాల్, కుందూ నది విస్తరణ హెడ్ ఆఫ్ అకౌంట్ కింద కోసం రూ.180 కోట్లు అడిగారు. రాజోలి, జొలదరాశి ప్రాజెక్టులకు రూ.40 కోట్లు, ఎస్సార్బీసీ కాలువకు రూ.40 కోట్లు, గురురాఘవేంద్ర ప్రాజెక్టుకు రూ.30 కోట్లు, గాజులదిన్నె ప్రాజెక్టుకు రూ.28 కోట్లు, హంద్రీనీవా కాలువ నుంచి 68 చెరువులకు నీటిని ఎత్తిపోసే పథకానికి రూ.40 కోట్లు.. ఇలా ప్రాజెక్టుల వారీగా అవసరమైన మేరకు నిధుల కేటాయింపులు చేయాలని నివేదికలు పంపారు.

మిగతా 7వ పేజీలో



గురురాఘవేంద్ర ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మాధవరం ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్

చట్టాలపై అవగాహన అవసరం

జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. కబర్ధి



ప్రసంగిస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. కబర్ధి

కర్నూలు లీగల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని, వారి చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ధి పిలుపునిచ్చారు. కర్నూలు నగరంలోని న్యాయ సేవాసదన్ భవనంలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో పోలీసు అధికారులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. అంతర్జాతీయ బాలల ఒడంబడిక మేరకు వారి హక్కుల పరిరక్షణకు భారత రాజ్యాంగంలో పలు అధికరణలు ఉన్నాయనీ, వాటిని అమలు చేయడానికి పోలీసు అధికారులు కృషి చేయాలని కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ బాలల్లో ఉండే నేర స్వభావాన్ని ప్రాథమిక దశలోనే గుర్తించి వారికి కౌన్సెలింగ్, విద్యాబోధన ద్వారా వారిలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కోర్టు మేజిస్ట్రేట్ సరోజినమ్మ, శాశ్వత లోక అదాలత్ అధ్యక్షుడు ఎం.వెంకట హరినాథ్, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాస ఆచారి, మానసిక వైద్యు నిపుణుడు డాక్టర్ చంద్రశేఖర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ జుబేదా బేగం, డీసీపీవో శారద తదితరులు పాల్గొన్నారు.

అదుపులో బర్డ్ ఫ్లూ

ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు

కర్నూలు అగ్రికల్చర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మూడు రోజుల క్రితం కర్నూలు నగరంలోని ఎన్‌ఆర్ పేటలో 15 బాతులు మృతి చెందడంతో పశుసంవర్ధక శాఖ అధికారులు వాటిని దూర ప్రాంతాలకు తీసుకెళ్లి గుంత తీసి పూడ్చి పెట్టారు. ఈ విషయాన్ని శనివారం కలెక్టర్‌కు అందించడంతో పాటు రాష్ట్ర ఉన్నతాధికారుల సూచనల మేరకు జేడీ శ్రీనివాస్ బర్డ్‌ఫ్లూ ఇతర జంతువులకు సోకకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. కర్నూలులో గుర్తించిన బర్డ్ ఫ్లూను ఇతర ప్రాంతాలకు సోకకుండా చర్యలు చేపట్టాలని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, కలెక్టర్ రంజిత్ బాషాతో పాటు పశుసంవర్ధక శాఖ యంత్రాంగాన్ని ఆదేశించడంతో బర్డ్‌ఫ్లూను నియంత్రించేందుకు కోళ్లకు సోకకుండా తదుపరి చర్యలు తీసుకున్నారు. రెండు జిల్లాల్లో 60కి పైగా తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి 24 గంటలు ముఖ్యమైన కాలనీలు, కోళ్ల ఫారాల వద్ద ఆకస్మిక తనిఖీలు చేసి వాటి యజమానులకు అవసరమైన సూచనలు, అందిస్తున్నారు. కర్నూలు సమీపంలోని పంచలింగాల చెక్‌పోస్టు, మంత్రాలయం మండలంలో మాధవరం, అదే విధంగా కౌతాళం మండలంలో బాపురం, ఆదోని మండలంలో పెద్దహరివాణం, హాలహర్వి మండలం చింతకుంట వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి బయటి ప్రాంతాల నుంచి కోళ్లు జిల్లాలో ప్రవేశించకుండా పర్యవేక్షణ చేస్తున్నారు.

బర్డ్ ఫ్లూ పూర్తి అదుపులో ఉంది

బాతులకు సంక్రమించిన బర్డ్‌ఫ్లూతో అవి మృతి చెందడం, వెనువెంటనే వాటిని దూర ప్రాంతానికి తీసుకెళ్లి పూడ్చడం జరిగిందని, ప్రస్తుతం 24 గంటలు తనిఖీ బృందాల ద్వారా బర్డ్‌ఫ్లూ ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకుంటున్నాం. చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి పక్క రాష్ట్రాల నుంచి కోళ్లు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాం.ఆందోళన అవసరం లేదు.

- శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి

మార్చి 3 నుంచి అహోబిలంలో బ్రహ్మోత్సవాలు

11న ఎగువ, 12న దిగువన కల్యాణోత్సవం



ఆళ్లగడ్డ(శిరివెళ్ల), ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీనృసింహస్వామి బ్రహోత్సవాలు మార్చి 3 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మఠం నిర్వాహకులు శనివారం వెల్లడించారు. అహోబిలేశుడు పార్వేట ముగించుకుని ఫిబ్రవరి 28న అహోబిలం క్షేత్రానికి చేరుకుంటారు. అనంతరం అహోబిలం మఠం 46వ పీఠాధిపతి పర్యవేక్షణలో ఫాల్గుణ శుద్ధ పంచమి నుంచి పౌర్ణమి వరకు బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఉత్సవాల్లో భాగంగా ఎగువ అహోబిలంలో 4వ తేదీన అంకురార్పణ, 5న ధ్వజారోహణం, 11న ఉదయం తిరుమంజనం, రాత్రి జ్వాలా నరసింహస్వామి, చెంచులక్ష్మీ అమ్మవారి ఉత్సవమూర్తులకు కల్యాణోత్సవం, 13న రథోత్సవం, 14న గరుడోత్సవం నిర్వహించనున్నారు. అలాగే దిగువ అహోబిలంలో 5న అంకురార్పణ, 6న ధ్వజారోహణం, 12వ తేదీ రాత్రి ప్రహ్లాదవరదస్వామి, అమృతవల్లీ అమ్మవారి ఉత్సవమూర్తులకు కల్యాణోత్సవం, 14న రథోత్సవం, 15న గరుడోత్సవం నిర్వహించనున్నారు. అదేవిధంగా ప్రతి రోజూ స్వామివారు ఓ ప్రత్యేక వాహనంపై భక్తులకు దర్శనమిస్తారు. బ్రహ్మోత్సవాల అనంతరం 16 నుంచి 18వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం ప్రహ్లాదవరదస్వామి తెప్పోత్సవ కార్యక్రమాలు జరుగుతాయి.

మత్స్యకారులకు సహకారం

- వారి ప్రయోజనాలే ధ్యేయంగా పని చేస్తున్నాం
- ఉమ్మడి జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ నవీన్ కుమార్



డైరెక్టర్లతో సమావేశమైన చైర్మన్ నవీన్‌కుమార్

కర్నూలు అగ్రికల్చర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారులకు అన్ని విధాలుగా సహకరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని జిల్లా మత్స్యకార సహకార సంఘం చైర్మన్ నవీన్ కుమార్ వెల్లడించారు. ఇప్పటికే మత్స్యకారులకు ఎంతో ప్రయోజనం చేకూర్చే నిర్ణయాలను తమ ప్రభుత్వం అమలు చేసేందుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. శనివారం మేనేజింగ్ డైరెక్టర్ సంధ్యారాణి సమక్షంలో జిల్లా మత్స్య సహకార సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మత్స్యకారులందరూ ఎన్‌ఎఫ్‌డీపీ, ఈశ్రమ్ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని చైర్మన్ కోరారు. కొత్త సొసైటీలను ఏర్పాటు, ఇప్పటికే కొనసాగుతున్న సంఘాల్లో అర్హులను సభ్యులుగా చేర్చుకోవడానికి సహకార సంఘాల అధ్యక్షులు సహకరించాలని మేనేజింగ్‌డైరెక్టర్ సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు. అనంతరం మత్స్యకారుల సంక్షేమానికి అవసరమైన కీలక అంశాలపై పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ పెద్దవీరేష్, డైరెక్టర్లు శేఖర్, భాస్కర్, నాగేషులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మల్లీశ్వరుడు, మద్దిలేటి, నగేష్ పాల్గొన్నారు.

కేఎంసీ కన్నతల్లితో సమానం

- ఇక్కడి నుంచే రాజకీయ ప్రస్థానం
- మాజీ మంత్రి డాక్టర్ ఎంవీ మైసూరారెడ్డి
- ఘనంగా పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం



పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంవీ మైసూరా రెడ్డి, తదితరులు

7లో

శుభ్రమైన జిల్లాగా తయారు చేద్దాం

కలెక్టర్ రంజిత్‌బాషా

గోనెగండ్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కర్నూలును రాష్ట్రంలోనే శుభ్రమైన జిల్లాగా తయారు చేద్దామని కలెక్టర్ రంజిత్‌బాషా పిలుపునిచ్చారు. శనివారం గోనెగండ్లలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. మార్గమధ్యంలో లక్ష్మీపేట కాలనీలో కలెక్టర్ అధికారులతో కలసి చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు ప్రతి నెలలో మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి నెల ఒక్కో థీమ్‌తో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. చెత్తనుంచి కంపోస్టు, వర్మి కంపోస్టు ఎరువులను తయారు చేసి అమ్మకాలు జరిపి పంచాయతీకి ఆదాయం తీసుకురావాలన్నారు. గోనెగండ్ల గ్రామాన్ని సర్పంచ్ హైమావతి శుభ్రంగా ఉంచారని, ఆమెను అభినందించారు. అనంతరం క్లాప్ మిత్రలను కలెక్టర్ శాలువాలతో సత్కరించారు. ఆ తర్వాత చెత్త నుంచి సంపద ఉత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. చెత్త సంపద కేంద్రంలో పనిచేస్తున్న క్లాప్ మిత్రలకు సకాలంలో జీతాలు అందించాలని డీపీవో భాస్కర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జెడ్పీసీఈవో నాసరరెడ్డి, డీపీవో భాస్కర్, సర్పంచ్ హైమావతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీవో మణిమంజరి, కార్యదర్శి సతీష్, మలాంగ్, ఈవోఆర్డీ అనంతశయన, ఏవో బాబుభాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.



గోనెగండ్ల ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

వచ్చే వేసవి కాలంలో జిల్లాలో తాగునీటి సమస్య రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రంజిత్ బాషా గాజులదిన్నె ఇరిగేషన్ డీఈ విజయకుమార్‌ను ఆదేశించారు. శనివారం ఆయన గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గాజులదిన్నె ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టులో ఎన్ని టీఎంసీల నీరు నిలువ ఉన్నదీ, ప్రాజెక్టు కింద ఎన్ని తాగునీటి పథకాలు ఉన్నదీ, రోజుకు ఎన్ని క్యూసెక్కుల నీరు అవసరం అయ్యేదీ డీఈఈ అడిగి తెలుసుకున్నారు. హెచ్‌ఎన్‌ఎస్ నుంచి గాజులదిన్నె ప్రాజెక్టుకు ప్రస్తుతం రోజుకు ఎన్ని క్యూసెక్కుల నీరు వస్తుంది అని కలెక్టర్ ఆరా తీశారు. నీటి విడుదల ఏమైనా తగ్గితే తనకు తెలియజేయాలని డీఈఈ విజయ్ కుమర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ కళ్యాణి, జీడీపీ డీఈఈ విజయ్‌కుమార్, ఏఈ మహమ్మద్ అలీ, ఉగ్రనరసింహుడు, సిబ్బంది పాల్గొన్నారు.

పొరపాట్లకు తావులేకుండా రీ సర్వే నిర్వహించాలి: కలెక్టర్

పొరపాట్లకు తావులేకుండా నియమ నిబంధనల ప్రకారం రీసర్వే ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. రీసర్వే పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన గోనెగండ్ల మండలంలో శనివారం రీసర్వే జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు మునిస్వామి, పొట్టరవితో మాట్లాడుతూ రీ సర్వే జరిగే సమయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు.

తుంగభద్ర

సాహిత్యం



కొత్త పుస్తకం



- మినీ కథల సంకలనం
- నేడు నరసం రాష్ట్ర ఏడో వార్షికోత్సవంలో ఆవిష్కరణ

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): కథ.. సంస్కృతిలో అంతర్భాగం. తెలుగు కథ జానపద, లిఖిత రూపంలో పిల్లల్ని, పెద్దలను కూడా ఆకట్టుకుంటుంది. ఊహాశక్తిని ప్రేరేపిస్తూ, పాఠకుల మనసులపై శాశ్వత ప్రభావాన్ని కథ చూపిస్తుంది. సామాజిక వాస్తవికతను, జీవన సంఘర్షణను, మానవ అనుభవాల గాఢతను ఎత్తి చూపించడంలో కథా ప్రక్రియ పాత్ర గణనీయం. మానవాళి అనుభవ సంపదను తరతరాలుగా కొనసాగించే అపురూప కళా రూపం కథ. మనిషి ఎదుగుదలలో కథలకు ఎనలేని ప్రాధాన్యత ఉన్నది. ముద్రణ రంగం పెరిగాక పత్రికలు, పుస్తకాల రూపంలో అశేష పాఠకులకు కథలు చేరువగా వచ్చేశాయి. వందలాదిగా కథకుల తమ కథలతో వినతికెక్కారు. అనేక మంది రచయితలు పాఠకులపై చెరగని ముద్ర వేశారు. మొత్తం మీద సాహిత్యంలో, మానవ జీవితంలో కథా ప్రాభవం వెలకట్టలేనిది. అలా తెలుగులో తొలి కథను బండారు అచ్చమాంబ రాశారు. అయినా గురజాడ రాసిన 'దిద్దుబాటు' తొలికథగా సాహిత్య ప్రపంచంలో నిలిచిపోయింది. నేటి తరానికి వస్తే...కర్నూలుకు చెందిన ప్రముఖ రచయిత్రులు చెక్కిలం విజయలక్ష్మి, తంగిరాల మీరా సుబ్రహ్మణ్యం వంటి వారి స్ఫూర్తితో కర్నూలులోనే గత ఏడేళ్ల క్రితం 'నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (నరసం) ఆవిర్భవించింది. నరసంలో రాష్ట్రంలోని అనేకమంది రచయిత్రులు, కవయిత్రులు ఉన్నారు. కర్నూలు కవయిత్రులు ఇందులో ఉన్నారు. వీరు కథలు, కథానికలు, నవలలు, కవిత్వం విరివిగా రాస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నరసం ఏడో వార్షికోత్సవానికి 31 మంది రచయిత్రులు రాసిన 31 కథల సంకలనం 'నరసం కర్నూలు కథలు' శీర్షికతో మినీ కథలు పాఠకుల ముందుకు వచ్చాయి. అతి తక్కువ సమయంలోనే రచయిత్రులు స్ఫూర్తిదాయకమైన కథలు రాశారు. ఈ సంకలనం తీసుకురావాలన్న సంకల్పం నరసం జిల్లా ప్రధాన కారదర్శి డాక్టర్ దండెబోయిన పార్వతీదేవిది కాగా, నరసం జిల్లా అధ్యక్షురాలు కా.వెం. సుబ్బలక్ష్మమ్మ ఇందుకు ప్రోత్సాహం ఇచ్చారు. కథాంశం ఐచ్ఛికం అని ప్రకటించడంతో, ఈ కథలలో కేవలం స్త్రీలకు సంబంధించిన అంశాలే కాకుండా వివిధ అంశాలు చోటు చేసుకున్నాయి. అయితే సంక్షిప్తత లక్ష్యంగా రాసిన కథలివి.

● విభిన్న కోణాలను సృజించిన రచయిత్రులు...

ఈ కథల సంపుటిలో రచయిత్రులు విభిన్న కోణాలను సృజిస్తూ కథలు రాశారు. సంసారంలో తలెత్తే సంక్షోభాలు, పితృస్వామ్య భావజాలం, ఆడపిల్లలకు విధించే ఆంక్షలు, సంకుచిత మనస్తత్వం, అహంకారంతో పెత్తనం చెలాయించే భర్తల అరాచకాలు, ఆంగ్ల మాధ్యమాల మోజులో మన సంస్కృతికి దూరమవుతున్న బాలలు, కర్మసిద్ధాంతాలు, ఆడపిల్లలకు పై చదువులకు ఎదురయ్యే ఆటంకాలు, స్త్రీ వివక్షత, అస్తిత్వం కోసం స్త్రీలు చేసే పోరాటాలు వంటివే కాకుండా, స్త్రీల ఆశయాలు, ఆకాంక్షలు, ఆధ్యాత్మిక అనుభూతులు, నైతికత, హాస్యం ఇలా అనేక అంశాలు ఇతివృత్తాలుగా వెలువడిన కథా కదంబమే ఈ పుస్తక సంకలనం.

● ఓనమాల స్థాయి నుంచి చేయి తిరిగిన రచయిత్రుల దాకా

ఈ సంకలనంలో ఇప్పుడిప్పుడే ఓనమాలు దిద్దుతున్న రచయిత్రుల మొదలు, చేయి తిరిగిన రచయిత్రుల కథలు ఉన్నాయి. నరసం తీసుకువచ్చిన ఈ తొలి సంకలనంలో, బుడిబుడి నడకలు వేస్తున్న రచయిత్రులు భవిష్యత్తులో ఉరకలేస్తూ పరుగులు తీసే స్థాయికి చేరవచ్చని నిశ్చయంగా చెప్పవచ్చు. ఈ ప్రయత్నాన్ని ఆహ్వానిస్తూ నరసం వ్యవస్థాపక అధ్యక్షురాలు తేళ్ల అరుణ అభినందనలు తెలుపగా, ప్రఖ్యాత బాలల కథా రచయిత డాక్టర్ ఎం. హరికిషన్ నూతన కథకులకు దిశానిర్దేశం చేస్తూ, విలువైన సూచనలతో చక్కని సమీక్షను రాశారు. ఈ పుస్తకం అన్ని ప్రముఖ పుస్తక విక్రయశాలల్లో అందుబాటులోకి రానుంది.



- డాక్టర్ కర్నాటి చంద్రమౌళిని, కర్నూలు

మధురిమలు



మాఘ మాసం వచ్చొంది
శీతాకాలం.. ఎండా కాలం..
రెంటినీ కలగలుపుకొని
మల్లెల గుభాళింపులు

గుండెల్లో కలవరింతలు
మాఘం రసికుడికి భోగం
మల్లెల మహత్యం

మల్లెల ఘుమఘుమలు
మాఘమాసం మధురిమలు

-సంగిపోగు ఆనంద్ రాజు, 9000280006



కవితలకు ఆహ్వానం

'యువకలం' శీర్షికకు యువకవుల నుంచి 15 లైన్లకు మించ కుండా కవితలను ఆహ్వానిస్తున్నాం. కవితలను పంపవలసిన చిరునామా... **'యువకలం' శీర్షిక, ఆంధ్రజ్యోతి (దినపత్రిక), ఇండస్ స్కూల్ పక్కన, గుత్తి రోడ్, పందిపాడు గ్రామం, కర్నూలు.**

నగరంలో నేడు

● నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ఉదయం 10 గంటలకు నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నారు. సాయంత్రం 7 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచీ రచయిత్రులు, కవయిత్రులు పాల్గొనే ఈ సభలో పుస్తక ప్రదర్శనలు, పుస్తక ఆవిష్కరణలు, కవి సమ్మేళనాలు నిర్వహిస్నారు.

● నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో ఉదయం 10 గంటలకు తైక్వాండో క్రీడా బెల్టుల ప్రదానోత్సవం ఏర్పాటు చేసినట్లు జిల్లా తైక్వాండో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి టి. వెంకటేశ్వర్లు తెలిపారు.

● నగరంలోని ఎ.క్యాంపు 'కుడా' కార్యాలయ ఆవరణలో సాయంత్రం 6.30 గంటలకు 'టేస్ట్ ఆఫ్ మదర్స్ లవ్' పేరుతో మహిళలకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు.

ఆకాశవాణిలో కిసాన్ దినోత్సవం



ప్రసంగిస్తున్న డైరెక్టర్ మురళి

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): నగరంలోని బళ్లారి రోడ్డులోగల కర్నూలు ఆకాశవాణి కేంద్రంలో శనివారం రేడియో కిసాన్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా కర్నూలు కేంద్రంలో ఏర్పాటు చేసిన కిసాన్ దినోత్సవానికి ఆకాశవాణి కర్నూలు కేంద్ర డైరెక్టర్ దేవరభొట్ల మురళి సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాశవాణి కిసాన్‌వాణి కార్యక్రమాలకు వ్యవసాయ పరిశోధన సంస్థలు, వ్యవసాయ శాఖ, పశుసంవర్థక శాఖ, మత్స్యశాఖల సహకారం విశేషంగా అందుతోందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ రైతు సాధికార సంస్థ కమ్యూనిటీ మేనేజర్, న్యాచురల్ ఫార్మింగ్ చీఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అధికారి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ రైతులకు ఆధునిక వ్యవసాయ సమాచారం చేరవేయడంలో ఆకాశవాణి పాత్ర గణనీయమని అన్నారు. నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్ డాక్టర్ ఎం. జాన్సన్ మాట్లాడుతూ వ్యవసాయ పరిశోధన ఫలితాలు రైతులకు చేరవేయడంలో రేడియో కేంద్రాలు వారధిగా నిలుస్తున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ పి. సుజాతమ్మ, వ్యవసాయ శాఖ ఏడీ అరుణకుమారి మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు రైతులకు చేరవేయడం ద్వారా ఆకాశవాణి రైతుల జీవితంలో భాగమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి వ్యవసాయ విభాగం కార్యక్రమ అధికారి జి. చంద్రశేఖర్ ప్రసంగించారు.

ఆమె చదువు



చాగలమర్రిలో మహిళల విద్యాభ్యాసం

- పాఠశాలకు వెళ్లని మహిళల జీవితంలో అక్షర వెలుగు
- స్త్రీల వికసానికి ఉల్లాస్
- ప్రారంభమైన బోధనా తరగతులు
- చదువు, దైనందిన విషయాలపై అవగాహన

తరుణి THARUNI

చాగలమర్రి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు.. అనే నినాదం ఇప్పుడు చాలా పాతపడిపోయిందిగాని, స్త్రీలు చదువు సమాజపు సాంస్కృతిక ఉన్నతికి గీటురాయి. జనాభాలో సగం మందిని చదువుకు దూరం చేసిన పరిస్థితులను అధిగమించి బాలికా విద్య ఇప్పుడు సర్వామోదం పొందింది. అయితే ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో మహిళల అక్షరాస్యత తక్కువే. ఈ నేపథ్యంలో నిరక్షరాస్యులైన మహిళలకు చదవడం, రాయడంతో పాటు డిజిటల్ లావాదేవిలు నిర్వహించేలా తీర్చిదిద్దేందుకు ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ)అనే పేరుతో వయోజన విద్యాశాఖ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మారుతున్న కాలానికి అనుగుణంగా వీరందరినీ అక్షరాస్యులను చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం దీని ప్రధాన లక్ష్యం. ఈ పథకం కింద ప్రాథమిక విద్యకు నోచుకోని వారిని, మధ్యలోనే బడి మానేసి అక్షరాలను మర్చిపోయిన వారిని గ్రామస్థాయిలో గుర్తించారు. ఇందుకు కార్యాచరణ రూపకల్పన చేసి క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నారు.

విద్యావంతులకు శిక్షణ

ఎలాంటి లాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా చదువు చెప్పడానికి పొదుపు సంఘాల్లో ఆసక్తి ఉన్న మహిళలను గుర్తించి వారికి ఇప్పటికే మండలస్థాయిలో శిక్షణ ఇచ్చారు. పాఠ్యాంశ సామగ్రిని అందజేశారు. ప్రతి గ్రామంలో పొదుపు సంఘాల్లో నిరక్షరాస్యులైన 10 మంది సభ్యులకు ఒక వలంటీర్ అక్షరాలతో పాటు సంతకాలు చేయడం నేర్పిస్తారు. వర్ణమాల, లెక్కలు కట్టడం, బ్యాంకు లావాదేవిల నిర్వహణ వంటి పలు అంశాలతో పాటు డిజిటల్ చెల్లింపులు, మొబైల్ బ్యాంకింగ్, ఆన్‌లైన్ చెల్లింపులు తదితర అక్షరాస్యతపైన పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకు గ్రామాల్లో వెసులుబాటు ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు అందరికీ ఆమోదయోగ్యమైన ప్రదేశాల్లో ప్రత్యేక తరగతులకు సిద్ధం చేశారు.




సంక్షిప్త వాచకాన్ని విడుదల చేస్తున్న అధికారులు

అక్షర వెలుగు నింపుతాం

మహిళలు డిజిటల్ మోసాలకు గురి కాకుండా అవగాహన కల్పిస్తున్నాం. తెలుగుభాష, గణితం నేర్పడంతో పాటు దైనందిన వినియోగానికి సంబంధించిన నైపుణ్యాలను పెంచుతున్నాం. చాగలమర్రి మండలంలో 1,000 మందిని నిరక్షరాస్యులుగా గుర్తించాం. వీరికి 100 మంది వలంటీర్లతో రోజుకు గంటన్నర పాటు బోధన జరిగేలా పర్యవేక్షణ ఉంటుంది. శిక్షణ కాల పరిమితి పూర్తయ్యే నాటికి మహిళల్లో అక్షర వెలుగు నింపుతాం.

-నాగమ్మ, వెలుగు ఏపీఎం, చాగలమర్రి మండలం

నిరక్షరాస్యుల ఎంపిక



అక్షర వెలుగు పుస్తకం

నంద్యాల జిల్లాలో 28 మండలాల్లో 26,784 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలని లక్ష్యం నిర్ణయించుకున్నారు. ఇందుకు 2,592 కేంద్రాలు, 2,677 మంది వలంటీర్లను నియమించారు. ఆళ్లగడ్డ మండలంలో 650 మంది నిరక్షరాస్యులు, శిరివెళ్లలో 1,125, రుద్రవరం 1,150, చాగలమర్రి 1,000, ఉయ్యాలవాడ 500, దొర్నిపాడు 475 మంది నిరక్షరాస్యులను గుర్తించారు. వీరికి చదువు చెప్పేందుకు వలంటీర్లకు, వీవోఏలకు తగిన శిక్షణ ఇచ్చారు. వీరందరూ ప్రతి రోజు సుమారు రెండు గంటల పాటు నిరక్షరాస్యులకు తరగతులు నిర్వహిస్తారు. బోధనకు జిల్లా వ్యాప్తంగా మార్గదర్శక వాచకం, అక్షర వెలుగు సంక్షిప్త వాచకం, అభ్యాసపు హాజరు పట్టికలు అందించారు. వీటన్నింటినీ మండల కేంద్రాల నుంచి అన్ని గ్రామీణ ప్రాంతాల్లోని వయోజన విద్యా కేంద్రాలకు సరఫరా చేశారు. స్వయం సంఘాల్లో వీవోఏలను వలంటీర్లుగా ఎంపిక చేసి వారి ద్వారా గ్రామాల్లో చదువు చెప్పిస్తున్నారు. జనవరి 27 నుంచి ప్రారంభమైన ఈ శిక్షణా తరగతులు మార్చి నెల 18 నాటికి శిక్షణ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఈ ప్రత్యేక శిక్షణా తరగతుల ప్రక్రియపై వివిధ శాఖల అధికారులను పర్యవేక్షకులుగా నియమించారు. వయోజన విద్య సజావుగా సాగేలా వీరు పర్యవేక్షించనున్నారు.

అలరించిన త్యాగరాజ ఆరాధనోత్సవ నృత్యాలు



త్యాగరాజ ఆరాధనోత్సవంలో అతిథులతో చిన్నారి నృత్య కళాకారులు

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో శనివారం రాత్రి నిర్వహించిన త్యాగరాజ ఆరాధనోత్సవ నృత్యాలు ఆకట్టుకున్నాయి. నగరంలోని సూర్యకళా కల్చరల్ అకాడమీ, సద్గురు త్యాగరాజ సన్మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వందకు పైగా చిన్నారులు తమ నృత్య రూపకాలతో ఆకట్టుకున్నారు. త్యాగరాజ కీర్తనలకు చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాంశాలు ప్రత్యేకంగా నిలిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమానికి హార్ట్ ఫౌండేషన్ అధ్యక్షుడు, ప్రముఖ గుండె వైద్య నిపుణులు పి.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, సభాధ్యక్షులుగా టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు విద్వాన్ పత్తి ఓబులయ్య వ్యవహరించారు. సూర్యకళా కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు బైలుపాటి సోమా శంకరయ్య, అధ్యక్షుడు బి. సుధాకర్, కార్యదర్శి గీతాంజలి, లలితాపీఠం పీఠాధిపతి మేడా సుబ్రహ్మణ్యం స్వామి, సాహితీవేత్త స్వరూప్‌సిన్హా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ హార్ట్ ఫౌండేషన్ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను శాస్త్రీయ సంగీతం, నృత్యం పట్ల ఆసక్తి పెంచేలా ప్రోత్సహించాలని సూచించారు. కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ సంగీతమూర్తి త్రయంగా పేర్కొనే త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు ముగ్గురిలో మొదటి ఇద్దరికీ కర్నూలు జిల్లాతో అనుబంధం ఉందన్నారు. వారి పూర్వీకులు ఈ జిల్లాకు చెందినవారేనని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గీతాంజలి బృందం అనేక త్యాగరాజ కీర్తనలు ఆలపించారు.

జిల్లా కోర్టులో స్వచ్ఛ భారత్



మొక్కలు నాటుతున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. కబర్ధి, న్యాయాధికారులు

కర్నూలు లీగల్/ కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, జిల్లా కోర్టు సంయుక్తంగా శనివారం కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ పీవీ కిషోర్ రెడ్డి, జి.భూపాల్‌రెడ్డి, పి.పాండురంగారెడ్డి, టి.జ్యోత్స్నాదేవి, జి.అపర్ణ, జి.వందన, కల్యాణి, సరోజనమ్మ తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'మూలం-వనరు' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎన్విరానిమెంటల్ ఇంజనీర్ శంకర్‌నాయక్, సైంటిస్టు వీరేంద్ర కుమార్, ఇంజనీర్ పీవీ కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అవగాహన కల్పించారు. ఏపీపీసీబీ జోనల్ ఆఫీస్ కమ్ లేబొరేటరీ అండ్ రీజినల్ బిల్డింగ్ కర్నూలులో పాల్గొన్న వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే మెడికవర్, కిమ్స్ ఆసుపత్రుల్లో కూడా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్.వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ మూల స్థాయిలోనే మున్సిపల్ ఘన వ్యర్థాలను వేరు చేయడం ద్వారా పర్యావరణాన్ని సురక్షితంగా మారుస్తుందని పేర్కొన్నారు.

అక్కే అమ్మగా..!

- తల్లిదండ్రులు వలసబాట..
- తాను చదువుకుంటూ.. తమ్ముడిని చదివిస్తూ
- నేటి పిల్లలకు ఆదర్శంగా నిలుస్తున్న విద్యార్థిని బోయ నందిని



తమ్ముడు గౌతమ్‌కు అన్నం తినిపిస్తున్న అక్క నందిని




తమ్ముడు గౌతమ్‌తో కలిసి చదువుకుంటున్న అక్క నందిని

కోసిగి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అక్కనే అమ్మలా తన ఇద్దరి తమ్ముళ్లను చూసుకుంటోంది. తాను చదువుకుంటూ తన ఇద్దరి తమ్ముళ్లను చదువు, బాగోగులు చేసుకుంటోంది. అంతేకాదు ఇంటి పని, వంట పని చేస్తూ అందరికీ ఆదర్శంగా నందిని ఆదర్శంగా నిలుస్తుంది. కోసిగి మండల కేంద్రంలోని 7వ వార్డులో నివాసం ఉంటున్న బోయ బుగేని చిరుతపల్లి హనుమంతు, నాగవేణి దంపతులకు ముగ్గురు సంతానం. వీరిలో నందిని కోసిగిలోని బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. తిరుమల 5వ తరగతి వరకు చదువుకొని ఆ తరువాత బడి మానేసి పనికి వెళ్తున్నాడు. గౌతమ్ మూడో కుమారుడు కోసిగిలోని 1వ తరగతి చదువుతున్నాడు. అయితే. తల్లిదండ్రులు 15 రోజుల క్రితం కర్ణాటక రాష్ట్రంలో మిర్చి పనుల కోసం వలస వెళ్లారు. వీరితో పాటు ముగ్గురు పిల్లలను కూడా తమతో పాటు రావాలని తల్లిదండ్రులు కోరినా. కూతురు నందిని ఒప్పుకోలేదు. తాము వస్తే చదువు మధ్యలోనే ఆగిపోతుందని తెలిపింది. తాను చదువుకుని, తమ్ముళ్లను చదివించుకుంటూ ఇంటి వద్దనే ఉంటాననీ తల్లిదండ్రులకు నచ్చజెప్పింది. కూతురు మాటలు విన్న తల్లిదండ్రులు కాలనీ ప్రజలతో కలిసి కర్ణాటకకు వలస వెళ్లిపోయారు. తమ్ముళ్ల ఆలన పాలన చూసుకుంటూ.. తాను చదువుకుంటూ వారికి వంటా వార్పు చేసి పెడుతోంది. నందినిని చూసి పక్క ఇంటి వారితో పాటు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరిదేవి, ఉపాధ్యాయినులు మెచ్చుకుంటున్నారు. తల్లిదండ్రులు లేకున్నా ధైర్యంగా తమ్ముళ్లతో కలిసి ఇంటి పని చేసుకుంటూ పాఠశాలకు సక్రమంగా వెళ్తున్నారని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



వంట పాత్రలు శుభ్రం చేసుకుంటున్న నందిని

అమ్మా నాన్న గుర్తుకొస్తున్నారు



రోజు మా అమ్మే రెడీ చేసి అన్నం తినిపించి బడికి పంపేది. చాలా రోజుల నుంచి అమ్మనాన్నలు లేరు. మా అక్కే రెడీ చేసి అన్నం తినిపించి నన్ను బడిలో వదిలి తాను బడికి వెళ్తోంది. రాత్రి అమ్మ, నాన్న గుర్తుకు వస్తారు. - గౌతమ్

చదువు కోసమనే వెళ్లలేదు



మా అమ్మానాన్నలతో కలిసి నేను మా తమ్ముళ్లు వలస వెళితే మా చదువు మధ్యలోనే ఆగిపోతుంది. మేము కూడా చదువుకోకపోతే ఇబ్బందులు పడుతాము. బాగా చదువుకుని మంచి ప్రయోజకులుగా స్థిరపడి, నేను మంచి ఉద్యోగం సాధిస్తే మా అమ్మనాన్నల కష్టాలు తీరుతాయి. ఎంత కష్టమైనా సరే వలస వెళ్లకుండా నేను నా తమ్ముళ్లు చదువుకుంటున్నాం. - నందిని

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

● ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



కాల్వబుగ్గలో మహాశివరాత్రి పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

ఓర్వకల్లు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అధికారులు, ఫెస్టివల్ కమిటీ సభ్యుల సమష్టి కృషితో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కాల్వబుగ్గ రామేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు శివునికి ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, ఫెస్టివల్ కమిటీ సభ్యులు, అధికారులు ఆవిష్కరించారు. అనంతరం సమీక్ష సమావేశంలో ఆయా శాఖ అధికారులు ఏర్పాట్లపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమీక్ష సమావేశంలో ఈవో మద్దిలేటి అధ్యక్షత వహించారు. 25 నుంచి మార్చి 2వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకురాలు మల్లెల జ్యోతి, డీపీవో భాస్కర్, జనసేన నాయకులు సివిల్ సప్లయ్ డైరెక్టర్ మంజునాథ్, సుబ్బయ్య, ఎండోమెంటు అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ సుధారాణి, తహసీల్దార్ విద్యాసాగర్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎస్ఐ సునీల్ కుమార్, ఈవోఆర్డీ పాల్గొన్నారు.

ఐదేళ్ల తర్వాత భూ సంరక్షణకు నిధులు

● కర్నూలుకు రూ.1.50 కోట్లు.. నంద్యాలకు రూ.1.20 కోట్లు

కర్నూలు అగ్రికల్చర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలో గత ఐదేళ్లుగా భూసంరక్షణ అటకెక్కింది. దీంతో రైతులు పొలాలు నిస్సారమై పంట ఉత్పత్తులు తగ్గిపోయి నష్టాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం రాగానే మళ్లీ రైతుల్లో ఆశలు చిగురించాయి. ఈ సంవత్సరం భూసంరక్షణ శాఖకు కర్నూలు జిల్లాకు రూ.1.50 కోట్లు, నంద్యాల జిల్లాకు 1.20 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా భూసంరక్షణ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. కర్నూలు జిల్లాలో నాలుగు క్లస్టర్లు, నంద్యాల జిల్లాలో నాలుగు క్లస్టర్ల పరిధిలో రైతుల పొలాల్లో భూసంరక్షణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కర్నూలు జిల్లాలోని ఆదోని డివిజన్‌లో ఆదోని, హాలహర్వి, ఆలూరు, చిప్పగిరి మండలాలతో పాటు నంద్యాల జిల్లాలో ప్యాపిలి, డోన్ మండలాల పరిధిలో ఈ పనులు జరుగుతాయన్నారు. ఏప్రిల్ నుంచి రైతులకు సంబంధించిన పొలాల్లో పనులు చేపడతామని స్పష్టం చేశారు. నంద్యాల జిల్లాలో యు. కొత్తపల్లి, ఎర్రగుంట్ల, సంకలాపురం, అంబాపురం గ్రామాల క్లస్టర్లలో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కర్నూలు జిల్లాలో నాలుగు క్లస్టర్లు, కే.మార్కాపురంలో రెండు క్లస్టర్లలో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆదోని డివిజన్‌లో బైటిగేరి, బసలదొడ్డి గ్రామాల్లో పనులు చేపట్టనున్నట్లు డీడీ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

లక్ష్యాన్ని చేరుకోండి: డ్వామా పీడీ

ఓర్వకల్లు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో పని చేసే వేతనదారుల సంఖ్యను పెంచి లక్ష్యాన్ని చేరుకోవాలని డ్వామా పీడీ వెంకటరమణయ్య అన్నారు. శనివారం మండలంలోని కాల్వ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. ప్రతి కుటుంబానికి వంద రోజుల పని దినాలు కల్పించాలన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రలో భాగంగా హుశేనాపురం, ఓర్వకల్లు, నన్నూరు, లొద్దిపల్లె తదితర గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు కోర్సు డైరెక్టర్ నాగ ఎర్రమల, ఏపీవో కుమారసాయినాథ్, సర్పంచులు చంద్రగోవర్ధనమ్మ, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ చిన్నమ్మ, టీడీపీ నాయకులు గోవిందరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి,చంద్ర పెద్దస్వామి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఈవో, పంచాయతీ కార్యదర్శి మధ్య వాగ్వాదం

సమస్య పోలీసు స్టేషనుకు వెళ్లిన వైనం

రుద్రవరం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రుద్రవరం ఈవో సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునరెడ్డి మధ్య శనివారం వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇంటి పన్ను, కుళాయి పన్ను వసూలు చేయాలని చెప్పే విషయంలో, జీతాల బిల్లుల్లో పంచాయతీ కార్యదర్శి పేరు లేకుండా చేయడంతో ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగింది. ఇద్దరి మధ్య మాటల యుద్ధం కొనసాగడంతో సచివాలయ సిబ్బంది ఖంగుతిన్నారు. సమస్య పోలీసుస్టేషన వరకు వెళ్లింది. ఈ విషయంపై ఇన్‌చార్జి ఎంపీడీవో సుబ్రమణ్యం మాట్లాడుతూ ఈవో, పంచాయతీ కార్యదర్శి మధ్య జరిగిన గొడవ తమ దృష్టికి రాలేదని అన్నారు. సోమవారం విచారిస్తామని చెప్పారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రుద్రవరం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : చికిత్స పొందుతూ కుమ్మరి నాగేశ్వర్‌రావు (51) మృతి చెందినట్లు ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం చిన్నకంబలూరు సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. దీంతో శిరివెళ్ల మండలం బోయిలకుంట్ల గ్రామానికి చెందిన కుమ్మరి నాగేశ్వర్‌రావు తీవ్రంగా గాయపడడంతో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుని కుమారుడు కుమ్మరి మస్తాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శిరివెళ్ల గ్రామానికి చెందిన నూర్‌బాషాపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

● మండలంలోని బి.నాగిరెడ్డిపల్లెకు చెందిన చౌడమ్మ అనే మహిళ (72) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందు తాగింది. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కుమారుడు నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గూడ్స్ ప్రమాదంలో వృద్ధుడు...

డోన్ రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పట్టణ సమీపంలోని కొత్తబుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయ సమీపంలో రైల్వే ట్రాక్‌పై శనివారం గూడ్స్ రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందినట్లు డోన్ జీఆర్‌పీ ఎస్ఐ బిందుమాధవి తెలిపారు. కోట్లవారి పల్లెకు చెందిన చిన్నన్న (70)కు వినికిడి లోపం ఉంది. రైల్వే ట్రాక్ దాటుతూ గూడ్స్ రైలు వచ్చేది గమనించకపోవడంతో ప్రమాదం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్‌పీ ఎస్ఐ తెలిపారు.

ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

బనగానపలె, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామానికి చెందిన బాలుడు అనే వ్యక్తి భార్య శివమ్మ (35) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్థులు శనివారం తెలిపారు. శివమ్మ మృతదేహాన్ని బనగానపల్లె వైద్యశాలకు తరలించారు. కుటుంబ సమస్యల కారణంగానే మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.

హెచ్‌ఎం సస్పెండ్

పాణ్యం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆలమూరు ఎంపీయూపీ పాఠశాల హెచ్‌ఎం బి. మల్లేశ్వర్‌ను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం పాఠశాలలో బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఎంఈఓ, ఐసీడీఎస్ అధికారులు విచారించి నివేదికలు పంపినట్లు తెలిపారు. ఈ మేరకు బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్‌ఎంను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అయితే అంతకు ముందు బాలిక కుటుంబ సభ్యులు హెచ్‌ఎంకు దేహశుద్ధి చేసినట్లు తెలిసింది.

గడ్డివామి దగ్ధం

వెల్దుర్తి, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): మండలంలో బొమ్మిరెడ్డిపల్లె గ్రామంలో శనివారం మధ్యాహ్నం జాతీయ రహదారి పక్కన ఉన్న రైతు గిడ్డయ్య కల్లందొడ్డిలో ఉన్నపలంగా మంటలు వ్యాపించాయి. స్థానికులు గమనించి అగ్నిమాపక శాఖ వారికి సమాచారం అందించారు. మిగతా రైతుల కల్లందొడ్లకు మంటలు వ్యాపించకుండా అగ్నిమాపకశాఖ సిబ్బంది మంటలను అదుపుచేశారు. రైతు గిడ్డయ్య గడ్డివాము పూర్తిగా కాలిపోవడంతో రూ.50 వేల ఆస్తినష్టం వాటిల్లింది.

వైద్య విద్యార్థి ఆత్మహత్యాయత్నం

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మెడికల్ కాలేజీలో విద్యార్థిని ఆత్మహత్యాయత్న ఘటనపై విచారణ కమిటీ ఏర్పాటు చేశామని ప్రిన్సిపాల్ డా.కే. చిట్టి నరసమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. 2022 బ్యాచ్ రెండో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థి క్రిమిసంహారక మందు తాగిందని, ఈ ఘటనపై అటు వైపు పోలీసులు విచారణ కూడా జరుపుతున్నారని తెలిపారు. మరో వైపు కాలేజీలో కూడా ముగ్గురు ప్రొఫెసర్లతో ఇంటర్నల్ కమిటీ వేశామని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు.

నిధులు.. నీరు..!



హంద్రీ నీవా కాలువ

(5వ పేజీ తరువాయి)

సీమ ప్రాజెక్టులకు రూ.12,400 కోట్లు

● రాయలసీమ జిల్లాలకు సాగు, తాగునీరు అందించే హంద్రీ నీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు రూ.12,400 కోట్లు నిధులు కేటాయించాలని ప్రతిపాదనలు పంపారు. అందులో కర్నూలు, నంద్యాల జిల్లాలకు రూ.2,340 కోట్లు ప్రతిపాదించారు.

● కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో 6.05 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా చేపట్టిన హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు 2025-26 బడ్జెట్‌లో రూ.3,500 కోట్లు కేటాయించాలని ఆ ప్రాజెక్టు అనంతపురం సీఈ నాగరాజు ప్రతిపాదన పంపారు. కర్నూలు జిల్లాలో విస్తరణకు రూ.690 కోట్లు అవసరం ఉంది.

● నంద్యాల, కడప, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో 2.60 ఎకరాలకు సాగునీరు అందించే గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుకు రూ.3,500 కోట్లు నిధులు అవసరం ఉందని ఆ ప్రాజెక్టు తిరుపతి సీఈ మల్లికార్జునరెడ్డి ప్రతిపాదనలు పంపారు. అందులో నంద్యాల జిల్లాలో పనులకు రూ.450 కోట్లు అవసరం ఉంది. కర్నూలు, కడప జిల్లాల్లో పెండింగ్ బిల్లులే రూ.1,900 కోట్లు చెల్లించాల్సి ఉంది.

● నంద్యాల, కడప జిల్లాల్లో 2.75 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టుకు రూ.5,400 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని ఈ ప్రాజెక్టు కడప సీఈ శ్రీనివాసులు ప్రతిపాదనలు పంపారు. నంద్యాల జిల్లాలో పెండింగ్ బిల్లులే సుమారుగా రూ.1,200 కోట్లు చెల్లించాల్సి ఉంది.

● ఆ ప్రాజెక్టుల మాటేమిటి?

కరువు, వలసల నివారణే లక్ష్యంగా 2019కి మునుపు టీడీపీ ప్రభుత్వంలో ఆలూరు, ఆదోని నియోజకవర్గాల్లో 80 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని రూ.1,942 కోట్లతో వేదవతి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. రూ.90 కోట్లు ఖర్చు చేశారు. మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో 40 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని రూ.1,985.42 కోట్లతో ఆర్డీఎస్ కుడి కాలువ (రైట్ బ్యాంక్ కెనాల్) చేపట్టారు. 0.65 శాతం రూ.12.90 కోట్లు పనులు మాత్రమే చేశారు. వైసీపీ హయాంలో నిధుల లేమితో నిర్మాణాలు అటకెక్కాయి. టీడీపీ ప్రభుత్వం రాగానే పనులు మొదలు పెడుతామని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి ఎన్నికల ముందు స్పష్టమైన హామీ ఇచ్చారు. మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వం రావడంతో వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టుపై ఆశలు చిగురించాయి. ఎనిమిది నెలలు దాటినా పనులు మొదలు పెట్టలేదు. రెండు ప్రాజెక్టులకు రూ.3,927.42 కోట్లు అవసరం ఉంది. పెరిగిన రేట్లు సరేసరి. 2025-26 బడ్జెట్‌లో టీబీపీ ఎల్లెల్సీతో కలిపి ఈ రెండు ప్రాజెక్టులకు రూ.250 కోట్లు ప్రతిపాదించారు. అందులో వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువకు రూ.200 కోట్లు మించదు. ఇప్పటికే రూ.14 కోట్లు బకాయి ఉంది. అంటే కావాల్సిన నిధుల్లో 5.09 శాతం కూడా ప్రతిపాదించలేదు. ఆ బడ్జెట్ కూడా ఇస్తారని నమ్మకం లేదు. అంటే ఈ ఏడాది వేదవతి, ఆర్డీఎస్‌లు పట్టాలెక్కడం ప్రశ్నార్థకమేనా..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏటా 5-10 శాతం నిధులు కేటాయిస్తే వీటిని పూర్తి చేయడానికి ఎంత తక్కువ కాదన్నా 25 ఏళ్లు పడుతుందని నిపుణులు అంటున్నారు. బడ్జెట్ కేటాయింపులకు ఇంకా సమయం ఉండడంతో ఎమ్మిగనూరు, కోడుమూరు ఎమ్మెల్యేలు బీవీ జయనాగేశ్వరరెడ్డి, బొగ్గుల దస్తగిరి, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డిలు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడులపై ఒత్తిడి తీసుకొచ్చి ఈ ప్రాజెక్టులకు రూ.1,000-1,500 కోట్లు కేటాయించి పనులు మొదలు పెట్టాలని రైతులు కోరుతున్నారు.

● ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రాజెక్టుల వారీగా 2025-26 బడ్జెట్ ప్రతిపాదనలు

ప్రాజెక్టు	ప్రతిపాదించిన బడ్జెట్(రూ.కోట్లల్లో)
శ్రీశైలం ప్రాజెక్టు	55
టీబీపీ ఎల్లెల్సీ, వేదవతి, ఆర్డీఎస్	250
కేసీ కెనాల్ కుందూ విస్తరణ	183
ఎస్సార్బీసీ కాలువ	40
రాజోలి, జొలదరాశి ప్రాజెక్టులు	40
గురురాఘవేంద్ర ప్రాజెక్టు	30
గాజులదిన్నె జలాశయం	28
68 చెరువుకుల నీటి ఎత్తిపోతలు	40
సిద్ధాపురం ఎత్తిపోతల పథకం	8
జీతాలు, ఇతర ఖర్చులు	250
మొత్తం	**924**
హంద్రీనీవా ప్రాజెక్టు	690
గాలేరు-నగరి ప్రాజెక్టు	450
ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టు	1,200
మొత్తం	**3,264**

● గాజులదిన్నెకు ఇచ్చింది రూ.28 కోట్లు

కర్నూలు జిల్లాలో ఏకైక ప్రాజెక్టు గాజులదిన్నె జలాశయం. 4.5 టీఎంసీ నుంచి 5.50 టీఎంసీలకు సామర్థ్యం పెంపు, నూతన గేట్లు ఏర్పాటు పనులు, భూ సేకరణ కలిపి రూ.137 కోట్లతో చేపట్టారు. వైసీపీ ప్రభుత్వం రూ.24 కోట్లు బిల్లులు బకాయి పెట్టింది. బకాయి చెల్లింపు, పనులు చేయాలంటే రూ.72 కోట్లు అవసరం ఉంది. ప్రతిపాదించింది మాత్రం రూ.28 కోట్లే.



మాట్లాడుతున్న మైసూరా రెడ్డి

కేఎంసీ కన్నతల్లితో సమానం

● ఇక్కడి నుంచే రాజకీయ ప్రస్థానం

● మాజీ మంత్రి డాక్టర్ ఎంవీ మైసూరారెడ్డి

● ఘనంగా పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మెడికల్ కళాశాల (కేఎంసీ) కన్నతల్లితో సమానమని మాజీ మంత్రి డాక్టర్ ఎంవీ మైసూరా రెడ్డి అన్నారు. విద్యార్థి దశలోనే కర్నూలు మెడికల్ కాలేజీలో నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్న తన రాజకీయ ప్రస్థానం మొదలైంది ఇక్కడే అన్నారు. శనివారం కర్నూలు మెడికల్ కాలేజీలోని న్యూలెక్చరర్ గ్యాలరీలో అల్యూమినీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ కుమారస్వామి రెడ్డి అధ్యక్షతన కేఎంసీ పూర్వ విద్యార్థుల రెండు రోజుల వార్షిక సమావేశాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎంవీ మైసూరా రెడ్డి మాట్లాడుతూ కర్నూలు మెడికల్ కాలేజీ తనకు తల్లి తర్వాత తల్లి లాంటిదని, తాను ఎక్కడికి పోయినా డాక్టర్ అని కేఎంసీలో చదువుకున్నట్లు గర్వంగా చెప్పుకుంటామన్నారు. 1966 బ్యాచ్‌కు చెందిన తాను కాలేజీలో విద్యను అభ్యసించానని, అప్పట్లో విద్యార్థి దశలో మూడో సంవత్సరం రెప్రజెంటీవ్‌గా హౌస్ సర్జన్ విభాగ ప్రధాన కార్యదర్శిగా పని చేశానన్నారు. రిటైర్డు డీజీపీ డాక్టర్ డీటీ నాయక్ మాట్లాడుతూ జిల్లా చారిత్రంగా, పౌరాణికంగా, సంస్కృతి పరంగా ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. డాక్టర్ నాగేశ్వరరెడ్డికి పద్మ విభూషణ్ అవార్డు రావడం గర్వకారణమన్నారు. అమెరికాలో స్థిరపడ్డ ప్రఖ్యాత గైనకాలజిస్టు పి.గురురాజా మాట్లాడుతూ కాలేజీ తనకు డిగ్రీతో మానవత్వం, ఆత్మస్థైర్యాన్ని ఇచ్చిందన్నారు. మంచి స్నేహితుల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నామన్నారు. స్నేహితుల వద్ద కష్టపడే తత్వాన్ని అలవర్చుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో పి.శాంతికళ, కేఎంసీ ప్రిన్సిపాల్ కె.చిట్టినరసమ్మ, కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లు, సీటీవీఎస్ సర్జన్ డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి, కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ పి.చంద్రశేఖర్, డాక్టర్ విక్రమసింహారెడ్డి, ఎన్ఆర్ఐ సదాశివరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలమద్దయ్య, కోశాధికారి మహేశ్వరరెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్లు ప్రభాకర్ రెడ్డి, కె.వెంకటేశ్వర్లు, చిట్టి నరసమ్మ



హాజరైన కర్నూలు మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థులు

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ఆస్పరి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తంగరడోన గ్రామంలో ముల్ల నానేసాహెబ్ అనుమానాస్పదంగా మృతి చెందినట్లు సీఐ మస్తాన్ వలి శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన మూల నానేసాహెబ్, చందు బాషా, మునుస్వామి కలిసి శుక్రవారం రాత్రి10 గంటల సమయంలో మద్యం సేవించారు. అక్కడి నుంచి మునిస్వామి తన ఇంటికి బయలుదేరాడు. చాంద్ బాషాఇంటిలోకి వెళ్లి తలుపులు వేసుకొని నిద్రించాడు. శనివారం తెల్లవారుజామున మూడు గంట సమయంలో చాంద్ బాషా బయటకు వచ్చి ముల్లా నానే సాహెబ్‌ను లేపినా లేవలేదు చుట్టుపక్కల వారిని పిలిచి చూడగా మృతి చెందినట్లు తెలిసింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆదోని ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య ముల్లా భానుబీ, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య భానుబీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

హంద్రీ నీవా కాలువలో బాలుడి మృతదేహం లభ్యం

పత్తికొండ టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పత్తికొండ మండలం పందికోన గ్రామ సమీపాన ఈ నెల 13న హంద్రీనీవా కాలువలో ప్రమాదవశాత్తు పడి గల్లంతైన బాలుడు తులసి గౌడు (11) మృతదేహం శనివారం హంప దగ్గర హంద్రీనీవా కాలువలో మృతదేహం లభ్యమైంది. గత మూడు రోజులుగా పోలీసు, అగ్నిమాపక శాఖ సిబ్బంది గాలింపు చర్యలు చేసినా శనివారం హంద్రీ వద్ద బాలుడి మృతదేహం తేలియాడుతుండటంతో గాలింపు చర్యలు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది ప్రత్యేక బోటు ద్వారా బాలుడి మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చారు. మృతదేహాన్ని బయటకు తీసి పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. సీఐ జయన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స.హ చట్టం పేరుతో బ్లాక్ మెయిల్

● ఆసుపత్రి యజమాని నుండి రూ.50 లక్షలు డిమాండ్

● వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

●అరెస్టు చేసిన సీఐ శ్రీరాములు



వివరాలు వెల్లడిస్తున్న వన్‌టౌన్ సీఐ శ్రీరాం

ఆదోని, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిది. అలాంటి స.హ. చట్టాన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నారనడానికి ఈ ఘటన నిదర్శనం. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఏన్టీఆర్ వైద్య సేవలో అవకతవకలు జరిగాయని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలంటే రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసిన ఇద్దరు వ్యక్తులు కటకటాల పాలయ్యారు. ఈ సంఘటన ఆదోని పట్టణంలో శనివారం జరిగింది. పట్టణంలోని మధు ప్రైవేట్ ఆసుపత్రిలో ఏన్టీఆర్ వైద్య (ఆరోగ్యశ్రీ) సేవల్లో అవకతవకలు జరిగాయని, కలెక్టర్, సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని ఆదోని మండలం బసాపురం గ్రామానికి చెందిన కమ్మి ఏనుగుల రఘునాథ్, కమ్మి అడువేష్ ఆసుపత్రి యజమాని గురురెడ్డిని బెదిరించారు. కేసు వెనక్కి తీసుకోవాలంటే రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో గురురెడ్డి రూ.39 లక్షలు చెల్లించేలా అడ్వాన్స్ కింద రూ.5లక్షలు ఇచ్చేందుకు డీల్ కుదుర్చుకున్నారు. ఆదే రోజు ఆయన దగ్గర నుంచి బలవంతంగా రూ.10వేలు ఫోన్ పే ద్వారా తీసుకున్నారు. ఆసుపత్రి యజమాని గురురెడ్డి ఈనెల 11వ తేదిన తనను డబ్బుల కోసం బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాని స్టేబుళ్లు బాల భాస్కర్, మునిచంద్ర ఇంటి నోటీసులు ఇవ్వడానికి బసాపురం గ్రామానికి వెళ్లారు. అయితే నిందితులు వారిపై తిరగబడి దాడి చేశారు. కొత్త బ్రిడ్జి వద్ద వారిని అరెస్టు చేసినట్లు ఆదోని ఒకటో పట్టణ సీఐ శ్రీరాం తెలిపారు. వీరు చాలామందిని స.హ చట్టం ఆధారం చేసుకొని బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. వీరిపై ఇన్నీ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైందన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి



మాట్లాడుతున్న రామచంద్రయ్య

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): రాయలసీమ జిల్లాల్లో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం సీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా గత వైసీపీ ప్రభు త్వం మోసం చేసిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. జిల్లాలోని వేదవతి, ఆర్‌డీఎస్, గుండ్రేవుల పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలన్నారు. ఈ నెల 22,23 తేదీలలో కడపలో జరిగే రాయలసీమ జిల్లాల ప్రాజెక్టు సదస్సును జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం, జిల్లా కార్యదర్శి పంపన్నగౌడు, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య పాల్గొన్నారు.

హాస్టళ్లను తనిఖీ చేసిన న్యాయాధికారి

కర్నూలు లీగల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్ సమీపంలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ ఆనంద నిలయం హాస్టళ్లను జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ధి శనివారం తనిఖీ చేశారు. హాస్టళ్లలో అందిస్తున్న ఆహార నాణ్యత సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొం టున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ఏవైనా సమ స్యలుంటే హెల్ప్‌లైన్ నెంబర్.15100కు ఫోన్ ద్వారా తెలియజేయాలని ఆయన సూచించారు. ఆ తర్వాత హాస్టల్‌లో ఉంటున్న విష్ణుప్రియ, లలిత, శిరీష పుట్టినరోజు వేడుకలను ఆయన స్వయంగా నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, త్రీటౌన్ సీఐ పి.శేషయ్య పాల్గొన్నారు.

ఏపీజీబీని కడపలోనే కొనసాగించాలి

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని సీఐటీయూ నగర కార్యదర్శి విజయ రామాంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం కల్లూరు ఎస్టేట్, వన్‌టౌన్ పోలీసు సమీపంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు బ్రాంచుల ఎదుట సీపీఎం అధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించే ప్రయత్నా లు మానుకోవాలన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు అబ్దుల్‌దే శాయ్, మహ్మద్, కుమార్, సీహెచ్ సాయిబాబా, లక్ష్మన్న, జయ రామ్ పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి కృషి చేయాలి: వీసీ

కర్నూలు లీగల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): సమాజాభివృద్ధికి న్యాయవాదులు కృషి చేయాలని రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఇన్‌చార్జి ఆచార్య ఎన్‌టీకే నాయక్ అన్నారు. శనివారం ప్రసూనా న్యాయ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్, ఫేర్‌వెల్ డే సందర్భంగా జరిగిన ఓ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో న్యాయ వ్యవస్థ ప్రధాన భూమిక వహిస్తోందని, రూల్ ఆఫ్ లాను పరిరక్షించేది కేవలం న్యాయ వ్యవస్థనే అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివాజీరావు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో రాణించాలంటే మంచి క్రమశిక్షణతో పాటు పుస్తకపఠనం, సాంకేతిక నైపుణ్యం అలవర్చుకోవాలన్నారు. కళాశాల డీన్ డా.శివకుమార్ మా ట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్లకు న్యాయ విద్యపై అవగాహన పెంచుకునేందుకు సహాయపడాలని కోరారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వీసీ బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

కార్మికులంతా ఈ-శ్రమ్ కార్డులు తీసుకోవాలి

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): కార్మికులంతా ఈ-శ్రమ్ కార్డులను తీసుకోవాలని కార్మిక శాఖ సహాయ కమిషనర్ సాంబశివ అన్నారు. శనివారం ఆటోనగర్‌లో రాయలసీమ ఆటోమొబైల్స్ దగ్గర ఏర్పాటు చేసిన ఈ-శ్రమ్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు మెకానిక్‌లకు ఈశ్రమ్ కార్డులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ ఈశ్రమ్ కార్డుతో కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక ప్రయోజనాలు అందు తాయన్నారు. కార్యక్రమంలో ఏఎల్‌ఓలు రాంప్రసాద్, హేమాద్రి, ఆటో నగర్ ప్రెసిడెంట్ ఖాద్రి సాహెబ్, రాయలసీమ ఆటో మొబైల్స్ అధినేత అబ్దుల్ సత్తార్, ఏఆర్ పార్ట్స్ అధినేత ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): నగరంలో వివిధ వార్డుల్లో జరిగే అభివృద్ధి పనులకు ఆదివారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, మేయర్ బీవై. రామయ్య, కమిషనర్ ఎస్.రవీంద్రబాబు శంకుస్థాపనలు చేయనున్నారు. కర్నూలు నియోజకవర్గ పరిధిలోని 2, 12, 23, 24, 50 వార్డుల్లో రూ.2.42 కోట్ల సాధారణ నిధులతో కొత్తపేటలోని ముస్లిం శ్మశాన వాటిక, వివిధ కాల నీల్లో మురుగునీరు కాలువల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నారు.

ఒకేషనల్ కళాశాలలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శనివారం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వాణిప్రసన్న ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసన్న కుమార్, సోమేష్, సుజాత, పార్థసారధి, పటేల్ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత
- నగరంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్

కల్లూరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. శనివారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 20, 41వ వార్డుల్లోని మాధవీనగర్ నారాయణ స్కూల్, వీకర్‌సెక్షన్ కాలనీలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర..స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు తడి, పొడి చెత్త కుండీల వాడకం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యతపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ప్రజా ఆరోగ్య అధికారి కె.విశ్వేశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు కె.పార్వతమ్మ, పెరుగు పురుషోత్తంరెడ్డి, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, జవ్వాజి గంగాధర్‌గౌడ్, నాగేశ్వరరావు, జనార్ధన్ ఆచారి, రాఘవేంద్రాచారి, మహేష్‌గౌడ్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛత పనుల్లో సీఈ కబీర్‌బాషా

కర్నూలు- ఆంధ్రజ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం 'స్వచ్ఛత దివాస్' కార్యక్రమం నిర్వహించారు. శనివారం కర్నూలు నగరంలో జలవనరుల శాఖ సీఈ కార్యాలయంలో సీఈ కబీర్ బాషా సహా ఇంజనీర్లు, సిబ్బంది చెత్తాచెదారం శుభ్రం చేశారు. అలాగే.. కర్నూలు సర్కిల్ కార్యాలయం ఆవరణలో డీఈఈ షేక్ కరీమూన్, సుష్మా, సూపరింటెండెంట్ విజయభారతి, ఏఈఈలు సంధ్యారాణి, మహేశ్వరి, సర్వతిబాయ్, గోపీనాథ్, సిబ్బంది చెత్త చెదారాన్ని శుభ్రం చేశారు.

కర్నూలు రూరల్: కృత్రిమ ఎరువులు వాడకంతోనే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. కర్నూలు మండలం గార్గేయపురం గ్రామంలో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పారిశుధ్య కార్మికులు, ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ్, పంచాయతీ కార్యదర్శి పురుషోత్తం, నరేంద్రనాథ్‌రెడ్డి, అలిపీరా, తహేర్‌బేగ్, సీతారామిరెడ్డి, రెడ్డిపోగు యేసేపు, రెడ్డిపోగు సురేష్ పాల్గొన్నారు.

● పంచలింగాల గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొని మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం చెత్త సేకరణకు కూడా ప్రజల నుంచి పన్నులు వసూలు చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెత్తపన్నును ఎత్తివేసిందని గుర్తు చేశారు. అనంతరం పరిశుభ్రతపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

కర్నూలు స్పోర్ట్స్: జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సత్యనారాయణ, యూనివర్సిటీ స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ వెంకటస్వామి సెట్కూరు సూపరింటెండెంట్ శ్యాంబాబు తదితరులు పాల్గొని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం యూత్ క్లబ్‌లకు యువజ సంక్షేమ శాఖ తరుపున గుర్తింపు, అఫిలియేషన్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు రోశన్న, సోమశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కర్నూలు న్యూసిటీ: పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత అని జిల్లా పరిషత్ పరిపాలన అధికారి సరస్వతమ్మ అన్నారు. శనివారం జడ్పీ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. జడ్పీ ఆవరణలో మొక్కలు నాటి, పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో పరిపాలన అధికారులు సి.మురళీమోహ న్‌రెడ్డి, జితేంద్ర, బసవశేఖర్, నాగేంద్రప్రసాద్, పుష్ప, కళ్యాణి, మాధవి, కౌసల్య, వాణి పాల్గొన్నారు.

● కార్మిక శాఖ కార్యాలయం ఎదుట స్వచ్ఛ దివస్‌లో భాగంగా అధికారులు, ఉద్యోగులు పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉప కమిషనర్ కె.వెంకటేశ్వర్లు, సహాయ కమిషనర్ సాంబశివ, సహాయ కార్మిక శాఖాధికారులు ఆర్.కేశన్న, ఎంఎల్.రాంప్రసాద్, పి.శ్రీలక్ష్మి, కే.హేమాద్రి పాల్గొన్నారు.

గూడూరు: ప్రజలందరి భాగస్వామ్యంతో గూడూరు నగర పంచాయతీని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుదామని కమిషనర్ రమేష్‌బాబు అన్నారు. శనివారం గూడూరులో 9వ వార్డు పడఖాన వీధిలో స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం 9వ వార్డు కౌన్సిలర్ కోడుమూరు షాషావలి ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిషనర్ రమేష్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకుముందు గూడూరు పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. మేనేజర్ విజయలక్ష్మి, శానిటరి ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కోడుమూరు రూరల్: స్వచ్ఛాంధ్ర.. స్వచ్ఛ దివస్‌లో భాగంగా శనివారం పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ, సచివాలయ సిబ్బది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పరిశుభ్రత ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. చెత్త సంపద కేంద్రాలను ముస్తాబు చేశారు. వర్మీ కంపోస్టు ఉప యోగాలను రైతులకు వివరించారు. లద్దగిరి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు అధ్వర్యంలో ఇంటింటికి తిరిగి తడి చెత్తకు ఆకుపచ్చ, పొడి చెత్త నీలం, ప్రమాదకర వస్తువుల వినియోగానికి ఎర్ర డబ్బాలను విని యోగించాలని తెలిపారు. అమడగుంట్లలో పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు స్వామి, నాగార్జున, మురళీధర్, వేణుగోపాల్, స్వప్నకుమారి, క్రిష్ణయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.


వీకర్‌సెక్షన్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో మొక్క నాటుతున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత


జలవనరుల శాఖ సర్కిల్ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు


గార్గేయపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి


జిల్లా పరిషత్ అవరణలో మొక్క నాటుతున్న మహిళా ఉద్యోగులు, గూడూరులో చెత్తను ఊడుస్తున్న కమిషనర్, అమడగుంట్లలో ర్యాలీ

'అశోకా'లో గ్రాడ్యుయేషన్ డే



విద్యార్థినికి డిగ్రీ పట్టాను అందజేస్తున్న క్లస్టర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ సాయి గోపాల్

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): దూపాడు సమీపంలోని అశోకా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. 2024 విద్యాసంవత్సరంలో బీటెక్, ఎంటెక్, బీఏ, ఎంసీఏ కోర్సులు పూర్తి చేసిన దాదాపు 800 మంది విద్యార్థులకు కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డీవీ సాయి గోపాల్ డిగ్రీ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడితే విజయం తప్పక లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సీఈవో హరిష్ కృష్ణ, ప్రిన్సిపాల్ నవీన్, ప్రొఫెసర్లు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రేపటి నుంచి జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు

కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 17 నుంచి 20 వరకు రెండో జాతీయ స్థాయి అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏపీ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సి.శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఏపీ నుంచి ఐదు జిల్లాల జట్లు ఈ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్నాయన్నారు.

హాజరు శాతం తగ్గకుండా చూడాలి: ఎంఈవో

సి.బెళగల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూడాలని మండల విద్యాధికారి ఆదాంబాషా హెచ్‌ఎంలకు ఆదేశించారు. శనివారం మండల విద్యావనరుల కేంద్రంలో ఆయన హెచ్‌ఎంలతో సమావేశమయ్యారు. విద్యార్థులను తమ తల్లిదండ్రుల వెంట వలస తీసుకెళ్లకుండా చూడాలన్నారు. ఈసమావేశంలో హెచ్ ఎంలు కిశోర్‌కుమార్, తిమ్మన్న, మునిస్వామి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంక్‌ల పరిశీలన: తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్‌లను ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న తాగునీటి ట్యాంక్‌ల స్థానంలో మరొకటి నిర్మిస్తున్నామన్నారు. ఆయన వెంట ఏఈ గోనె నాయక్ ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే

కల్లూరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. శనివారం మాదవీ నగర్‌లోని తన నివాసంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుంచి ఎమ్మెల్యే వినతులు స్వీకరించారు. కల్లూరు పరిధిలోని పందిపాడు ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు ఎమ్మెల్యేకు వినతి ఇచ్చారు. పెరుగు పురుషోత్తంరెడ్డి, మంచాలకట్ట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలను వినియోగించుకోండి

కోడుమూరు రూరల్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): ఇంకుడు గుంతలను వినియోగించుకోవాలని ఏపీవో మోదీన్ బాషా తెలిపారు. మండలంలోని ముడుమలగుర్తిలో ఇంకుడు గుంతల తవ్వకం పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. ఏపీవో మాట్లాడుతూ ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థపునీటిని ఇంకుడు గుంతలోకి మళ్లించడం ద్వారా పరిసరాలు శుభ్రంగా ఉంటాయన్నారు. ముడుమలగుర్తిలో 39, కల్లపరిలో 20 చొప్పున ఇంకుడు గుం తలు మంజూరయ్యాయని అన్నారు.

రేఖాగౌడుకు మాతృవియోగం

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): జనసేన ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రేఖాగౌడుకు మాతృవియోగం కలిగింది. శనివారం సాయంత్రం ఆమె తల్లి జె.శశికళ (65) ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పది రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా, శనివారం కోలుకోలేక మరణించారు. ఆమె మృతికి జనసేన నాయకులు, పలు పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.

బీసీ హాస్టల్‌ను తెరవాలి

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): నగరంలోని బీసీ హాస్టల్ పునఃప్రారంభించాలని ఆంధ్ర ప్రదేశ్ బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆనంద్‌బాబు, బీసీ యువజన సంఘం నాయకుడు రవిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం స్పెషల్ కలెక్టర్, ఇన్‌చార్జి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ టీకే వెంకటశేషులను కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆనంద్ బాబు మాట్లాడుతూ కేవలం అధికారుల సమన్వయ లోపంతోనే జిల్లా కేంద్రంలో బీసీ విద్యార్థుల హాస్టళ్లను మూసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇష్టంతో చదవాలి: తహసీల్దార్

సి.బెళగల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): హాస్టల్ విద్యార్థులు ఇష్టంతో చదవాలని తహసీల్దార్ పురుషోత్తం అన్నారు. శనివారం ఎస్సీ, బీసీ హాస్టళ్లను ఆయన సందర్శించారు. ఆయన వెంట ఎంఈవో ఆదాంబాషా, వార్డెన్లు రాముడు, ధనుంజయుడు, ఎంఆర్‌సీ రాజారావు ఉన్నారు.

అవినీతి నిర్మూలనకు యువత నడుం బిగించాలి


క్యాలెండర్‌ను అవిష్కరిస్తున్న యాక్ ప్రతినిధులు

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): అవినీతి నిర్మూలనలో యువత భాగస్వాములు కావాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ (యాక్) రాష్ట్ర సలహాదారులు కొంకతి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. శనివారం బిర్లా కాంపౌండులోని రాయలసీయ జేఏసీ కార్యాలయంలో యాక్ కార్యావర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే అవినీతి అంతం కావాలన్నారు. రాయలసీమ జేఏసీ చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అవినీతి వల్ల ప్రభుత్వ కార్యాలయాలపై విశ్వాసం పోతోందని అన్నారు. కార్యక్రమంలో బీసీ జనసభ అధ్యక్షుడు టి.శేషఫణి, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు రమణకుమార్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మేయర్ అలక..!

- నగరంలోని ఓ హోటల్‌లో వైసీపీ నాయకుల సమావేశం

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఓ హోట ల్‌లో సమావేశ భవనంలో కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించి వైసీపీ కార్పొరేటర్ల సమావేశం నిర్వహించారు. సమావేశానికి వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు ఇటీవల ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనం మేయర్ పీఠంపై టీడీపీ కన్ను అనే అంశంపై చర్చ జరిపేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎస్వీ మోహన్ రెడ్డిని నగర మేయర్‌ను పిలిచావా అని అడిగారు. అయితే.. ఎస్వీ మోహన్ రెడ్డి కూడా అదే విధంగా నీవు పిలిచావని నేను పిలవలేదని సమాధానమిచ్చారు. ఈ మేరకు నగర మేయర్ అప్పుడే సమావేశ భవనంలోకి రావడంతో అతనిని పిలవలేదని తెలుసుకున్న బీవై రామయ్య సమావేశం నుంచి ఉన్నఫలంగా నిష్క్రమించారు. అనంతరం బీవై రామయ్యను మేయర్‌గా ఎన్నుకునేందుకు ఎంత మంది చేతులెత్తుతారని అడుగగా.. ఎవరూ కూడా చేతులెత్తలేదు. దీంతో బీవై రామయ్యపై కార్పొరేటర్లు విముఖంగా ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

అస్తవ్యస్తంగా డ్రైనేజీ

- కాలువను ఆక్రమించుకుని ఇంటి నిర్మాణం
- మురుగు నీరంతా రోడ్డుపైకి..
- ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): నగర పాలక కార్యా లయంలో వెనుక ఉన్న ఈసీఎం కాంపౌండులో డ్రైనేజీ అస్తవ్యస్తంగా తయారైంది. గతేడాది కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే నిర్మాణం పూర్తి కాకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ముఖ్యంగా ఓ ఇంటి యజమాని కాలువను ఆక్రమించుకుని ఇంటి నిర్మాణం చేపట్టారు. దీంతో కాలువ నిర్మాణం సగం వరకు వచ్చి ఆగిపోయింది. దీంతో నీరంతా ఎక్కడికి వెళ్లలేక రోడ్డుపైకి వచ్చి చేరుతోంది.

● **డ్రైనేజీ నీరంతా రోడ్డుపైకి**

డ్రైనేజీలో వెళ్లాల్సిన మురుగునీరు రోడ్డుపైకి వచ్చి నిలుస్తోంది. 40 అడుగుల రోడ్డును ఓ ఇంటి యజమాని ఆక్రమించుకోవడంతో అది 34 అడుగులైంది. సుమారు 6 అడుగుల కాలువను ఆక్రమించుకుని నిర్మాణం చేపట్టారు. దీంతో పక్కన నుంచి రావాల్సిన కాలువ నిర్మాణం అక్కడికి వచ్చి ఆగిపోయింది. నిర్మాణం కూలిస్తే గాని కాలువ నిర్మాణం సజావుగా సాగదు.



కాలువకు అడ్డంగా నిర్మించుకున్న ఇల్లు, రోడ్డుపై నిలిచిన మురుగునీరు

పలుమార్లు స్థానికులు అధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. మురుగు నీరంతా రోడ్లపైకి చేరడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● **మంత్రి దృష్టికి సమస్య..**

ఈవిషయాన్ని మంత్రి టీజీ భరత్ దృష్టికి తీసుకెళ్లినట్లు కొందరు తెలిపారు. సమస్యను పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. అయితే అధికారులు కాలయాపన చేస్తున్నారు. కాలనీవాసులు నగర పాలక కమిషనర్, కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అయినా కూడా స్పందన రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


95 శాతం కాలువ నిర్మాణం పూర్తయింది



కాలనీలో 95 శాతం కాలువల నిర్మాణం పూర్తయింది. నిబం ధనలకు విరుద్ధంగా ఇంటి నిర్మాణం చేపట్టడంతో కాలువ నిర్మాణానికి అడ్డంకిగా మారింది.

\- సునీల్, స్థానికుడు

మా ఇంటి ముందు పగులకొట్టాం



కాలువల నిర్మాణం కోసం మా ఇంటి ముందు ఉన్న బండలు.. నిర్మాణాలను పగల కొట్టాం. కాలువల నిర్మాణం చేపడితే అందరికి మంచి జరుగుతుంది.

\- కిరణ్, స్థానికుడు

సమస్యను పరిష్కరిస్తాం

త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

\- ప్రదీప్‌కుమార్, సిటీ ప్లానర్, నగర పాలక సంస్థ

రేపు జాబ్‌మేళా

కోడుమూరు రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కోడుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జాబ్ మేళా ఉంటుందని ప్రిన్సిపాల్ పద్మావతి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ ఉద్యోగావకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ నిరుద్యోగ యువతీ యువకులు అవకాశం వినియోగించుకోవాలని సూచించారు.

ఆందోళనను జయప్రదం చేయండి

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్(ఏటీసీ)లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 24న జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న ఆందోళనలను జయప్రదం చేయాలని స్టాండ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు దివాకర్ పిలుపునిచ్చారు. శనివారం కేకే భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఆటో ఇతర వాహనాల ఎఫ్సీలను ఇప్పుడున్న పద్ధతిలో కాకుండా ఏటీసీ సెంటర్ల పేరుతో ప్రైవేట్ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అప్పజెప్పడం సరికాదన్నారు.

ప్రభుత్వం శనగలను కొనుగోలు చేయాలి

మద్దికెర, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పప్పుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించి, కొనుగోలు చేయాలని మండల వైసీపీ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్, మండల వైసీపీ ఉపాధ్యక్షులు కృష్ణ యాదవ్ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక నిల్వ ఉంచుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ గోదాములు లేకపోవడంతో డబ్బులు చెల్లించి ప్రైవేటు గోదాముల్లో పెట్టుకుంటున్నారన్నారు. ప్రభుత్వం కందులకు మాత్రమే గిట్టుబాటు ధర కల్పించి పప్పుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించలేదని, వెంటనే గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.

దోమల వ్యాప్తిపై జాగ్రత్తగా ఉండాలి

మద్దికెర, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలో దోమలు పుట్టకుండా.. కుట్టకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని మలేరియా జోనల్ అధికారి డా.లక్ష్మణ్ నాయక్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రికార్డులు పరిశీలించి అనంతరం సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది పర్యటించి దోమ కాటు వల్ల కలిగే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి రాగిని, సీహెచ్‌వో నిరంజన్‌బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా, ల్యాబ్ టెక్నీషియన్ విజయకుమార్ తదితరులు ఉన్నారు.

తుగ్గలి: గ్రామీణ ప్రాంతాల్లో వ్యాప్తి చెందే అంటు వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని మలేరియా నివారణ అధికారి డా.లక్ష్మణ్ నాయక్ అన్నారు. శనివారం ప్రభుత్వ వైద్యశాలలో వైద్యసిబ్బందితో ఆయన మాట్లాడుతూ మనం నివసించే పరిసర ప్రాంతాల్లో మురుకు కుంటలు లేకుండా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా దోమల వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో డా. ప్రవీణ్ కుమార్, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

కాలువపై అక్రమ నిర్మాణాలు కడితే చర్యలు

పత్తికొండ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కాలువలపై అక్రమకట్టడాలు కడితే చర్యలు తప్పవని ఈవో నరసింహులు హెచ్చరించారు. పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో శనివారం కాలువలపై అక్రమకట్టడాలను ఆయన పరిశీలించారు. పట్టణం విస్తరించడంతో మురుగు నీరు వెళ్లేందుకు అంబేడ్కర్ సర్కిల్ నుంచి ఆదోని దారి వరకు నూతనంగా మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. అయితే దుకాణదారులు, ఇంటి యజమానులు నూతనంగా నిర్మించిన మురుగు కాలువలపై కట్టడాలు చేపడుతున్నారన్నారు. వాటిని వెంటనే కూల్చివేయాలని, లేనిపక్షంలో తామే కూల్చివేస్తామని హెచ్చరించారు.

పదోన్నతితో బాధ్యత పెరిగింది


సీనియర్ అసిస్టెంటుగా పదోన్నతి పొందిన వెంకట్రాముడును సన్మానం చేస్తున్న సిబ్బంది

తుగ్గలి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందడంతో మరింత బాధ్యత పెరిగిందని వీఆర్వో వెంకట్రాముడు అన్నారు. శనివారం తుగ్గలి తహసీల్దార్‌కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి, డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు, వీఆర్వోలు బొందిమడుగుల వీఆర్వోగా పని చేస్తున్న వెంకట్రాముడు పదోన్నతిపై పత్తికొండ ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు చేపట్టడంతో సన్మానం చేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ సుదాకర్, వీఆర్వోలు నాగేంద్ర, కృష్ణారెడ్డి, కాశిరంగస్వామి ఉన్నారు.

వీఆర్వో జయరామిరెడ్డిని విచారించండి

ఆదోని రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వంలో ఆదోని మండిగిరి వీఆర్‌వోగా విధులు నిర్వహించిన జయరామిరెడ్డిపై సమగ్రంగా విచారణ చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశాలు జారీ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో మండిగిరి వీఆర్‌వోగా ఉంటూ, సీనియర్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ వచ్చినా ఆదోని తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తూ అప్పటి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి భూకబ్జాలకు సహకరించాడని, జగనన్న కాలనీ భూసేకరణలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని, ఇతనిపై విచారణ చేపట్టాలని ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ జయరామిరెడ్డిని విచారణ చేపట్టి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదోని సబ్ కలెక్టర్‌కు ఆదేశించారు. ప్రస్తుతం జయరామిరెడ్డి మంత్రాలయం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.

'వాస్తవాలు తెలుసుకుని మాట్లాడండి..'

దేవనకొండ,ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం గురించి వాస్తవాలు తెలుసుకొని ఆలూరు ఎమ్మెల్యే మాట్లాడాలని టీడీపీ జిల్లా బీసీ ఉపాధ్యాక్షులు మలకన్న అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందని విమర్శించే ముందు, మీ నాయకులు చేసిన తప్పులను గమనించాలన్నారు. చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అన్నివిధాల నాశనం చేసిన వైసీపీకి గత ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెప్పిన ఇంకా బుద్ధిలేదన్నారు.

తగ్గిన శనగ దిగుబడి

● పెరిగిన పెట్టుబడులు ● ఆదుకోని ప్రభుత్వం ● ఆందోళనలో రైతులు

తీవ్రంగా నష్టపోయాం...



ఐదెకరాలలో బోరుబావి కింద వేరుశనగ పంట సాగు చేశా. పంట దిగుబడి తగ్గిపోయింది. చెట్టుకు నాలుగైదు కాయలు కాసింది. ఎకరాకు 5 బస్తాలు మాత్రమే వస్తుంది. దాదాపు రూ.2.50 లక్షల మేర నష్టం వచ్చింది. మార్కెట్‌లో గిట్టుబాటు ధర కూడా కరువైంది. ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.

- వడ్డే అంజినేయ
రైతు దేవనకొండ

దేవనకొండ,ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి వైపరిత్యంతో వేరుశనగ రైతు కష్టాలలో కురుకుపోయాడు. వాతావరణం ప్రభావంతో పంట పెరగక, ఉడలు సరిగా రాకపోవడంతో కాయలు గుల్లబారడంతో పంట దిగుబడి తగ్గింది. పంట దిగుబడి ఎకరానికి మూడు,నాలుగు క్వింటాలకే పరిమితమైంది. పంట సాగుకి పెట్టుబడుల భారం రెట్టింపు శాతం పెరిగిపోవడంతో రైతులు నష్టాల బారిన పడ్డారు. దేవనకొండ మండలంలో రబీలో హంద్రీనీవా కాలువ, వ్యవసాయ బోర్ల కింద వేరుశనగ పంటను దాదాపు 4 వేల ఎకరాలలో రైతులు సాగు చేశారు. పంట విత్తేందుకు విత్తనాలు క్వింటం రూ.12,500లతో కొనుగోలు చేశారు. ఎకరాకు 100 నుంచి 120 కిలోల మేర విత్తనాలు విత్తి, వివిధ దశలలో రసాయనిక మందులు పిచికారి, పంట చివర్లో కోతకోసి, మిషన్‌తో కాయలు తీసే వరకు దాదాపు ఎకరా పంట సాగుకు రూ.60 వేల వరకు పెట్టుబడి పెడితే, పంట దిగుబడి 3 నుంచి 5 క్వింటాళ్లకు మించలేదని రైతులు వాపోతున్నారు. మార్కెట్ ధర ప్రకారం వేరుశనగ క్వింటం రూ.6,500 ఉండగా, నాణ్యత ప్రమాణాల పేరుతో రైతుల నుంచి రూ.5 వేల లోపే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని, ప్రభుత్వం శనగకు మద్దతు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.


పెరగని శనగ పంట

పంట పెరిగినా... కాయలు లేవు..



మూడు ఎకరాలలో వేరుశనగ పంట సాగు చేశా, వాతావరణం ప్రభావంతో పైరు పెరగలేదు. చెట్టుకి నాలుగైదు కాయాలు కాశాయి. రూ.2 లక్షలతో పంట సాగు చేశా. దిగుబడి వస్తుందని ఆశలేదు. పెట్టిన పెట్టుబడిలో సగం కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

- వంకాయల మాబుబాషా
రైతు దేవనకొండ

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలి

● ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా 48వ మహాసభలు నేషనల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సెమినార్ హాల్లో జరిగింది. ముఖ్యఅతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ విద్యావిధానాన్ని బలవంతంగా అమలు చేస్తూ ప్రాథమిక విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. సంక్షేమ హాస్టల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక సొంత భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఎలాంటి చర్యలు తీసుకోకుండా కార్పొరేట్ వ్యవస్థకు తొత్తులుగా వివరిస్తుందన్నారు. ఎన్నికల ముందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడిని అరికడతామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలైనా చర్యలు తీసుకోలేదని అన్నారు. అనంతపురం జిల్లా నారాయణ కళాశాలలో విద్యార్థి ఒత్తిడికి గురై మూడవ అంతస్తు నుంచి దూకి మృతి చెందారని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. విద్యార్థి కుటుంబాన్ని ఆదుకొని కారకులైన కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రంగప్ప కార్యదర్శి అబ్దుల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు రవిసాయి, నేషనల్ పాఠశాల అధినేత గోపాల్ రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి నరసింహ, రాధాకృష్ణ లక్ష్మణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్

కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ జమ చేయాలి



ఎంసీహెచ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ మాధవిలతకు వినతిపత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, మాత శిశు ఆసుపత్రులలో గత కొన్నేళ్లుగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సెక్యూరిటీ గార్డులకు పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా వారి అకౌంట్‌లో జమ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు కోరారు. ఆస్పత్రి సూపర్డింట్ డాక్టర్ మాధవిలత, డాక్టర్ పద్మ కుమారులను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు భీమేష్, వెంకన్న పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సాయం


రూ. 50వేలు సాయాన్ని అందిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నాయకులు

ఆలూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ఆలూరు మండలం అరికేర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న కుటుంబాన్ని ఫీల్డ్అసిస్టెంట్‌ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు అంజిబాబు ఆధ్వర్యంలో పరామర్శించారు. శనివారం ఆయన కుటుంబ సభ్యులకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాన్ని ఆదుకోవడంలో జాప్యం చేయడం తగదన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరేష్, పెద్దయ్య, మల్లప్ప, మునిస్వామి, స్వామిదాసు, హనుమంతు, సురేంద్ర, ఆంజనయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

ఘనంగా నలకదొడ్డిలో ఉరుసు ఉత్సవాలు


దర్గాలో పూజలు చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

పత్తికొండ టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నలకదొడ్డి గ్రామంలో మస్తానయ్య స్వామి ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శనివారం ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకుని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, టీడీపీ తెలుగు యువత అధికార ప్రతినిధి బత్తిన లోక్‌నాథ్, యువ నాయకులు బత్తిన రాజశేఖర్‌ల మస్తానయ్య స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

పార్టీ పురోభివృద్ధికి కృషి చేస్తా

ఆదోని టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ దక్షిణ మండల అధ్యక్షుడిగా ఎంపికైన మెహబూబ్ బాషా అన్నారు. పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా ఎన్నికల పరిశీలకుడు దేశాయి చంద్రన్న ఆధ్వర్యంలో శనివారం దక్షిణ మండల బీజేపీ అధ్యక్షుడిగా మెహబూబ్ బాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మళేకార్ శ్రీనివాసులు, అమరావతి నగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, ఆదోని సెంట్రల్ అధ్యక్షుడు తోవి నాగార్జున, సాదాపురం మండల అధ్యక్షుడు ఉషారాజ్, వెల్లాల మధుసూదన్ శర్మ, రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ యూసీ మునిస్వామి మెహబూబ్ బాషాను అభినందించారు.

ఆర్ఐగా మంజుల బాధ్యతల స్వీకరణ

వెల్దుర్తి, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఆర్ఐ) గా మంజుల శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు రెవెన్యూ డివిజనల్ కార్యాలయం నుండి బదిలీపై వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు.

టీడీపీతోనే గ్రామీణాభివృద్ధి: ఎంపీ, ఎమ్మెల్యే


నలకదొడ్డిలో సీసీ రహదారిని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

పత్తికొండ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): గ్రామీణప్రాంతాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. నలకదొడ్డి గ్రామంలో రూ.55లక్షలతో పూర్తిచేసిన సీసీ రోడ్లను శనివారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చినవెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రామీణప్రాంతాల అభివృద్ధిపై దృష్టిసారించారన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో భరత్‌నాయక్, ఎంపీడీవో స్వర్ణలత, తెలుగుయువత రాష్ట్రఅధికారప్రతినిధి బత్తినిలోక్‌నాథ్, పీఆర్‌ఏఈ వెంకటేష్, ఏపీవో వెంకటేశ్వర్లు, నాయకులు సాంబశివారెడ్డి,రామానాయుడు,వెంకటపతి, తిప్పన్న, కడవలసుధాకర్ స్థానిక నాయకులు అటికెలగుండరాజారెడ్డి, బత్తినిరాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలి

ఆదోని రూరల్, : ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం నాయకులు బాష, పాండురంగ, గాదిలింగప్ప ప్రభుత్వాన్ని కోరారు. రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం హనవాళ్ మిర్చి రైతులతో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ, ఖరీఫ్‌లో మిర్చి వేసిన రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టాలపాలయ్యారని, అదేవిధంగా వాతావరణ కాలుష్యంతో మిర్చి పంటకు తెగుళ్లు వచ్చి పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. కాబట్టి మిర్చి రైతులను కోరారు.

హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం

ఆలూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్రరెడ్డి అన్నారు. శనివారం ఆలూరు పట్టణంలోని అతిథి హోటల్‌లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలలు గడుస్తున్నా సూపర్ సిక్స్ హామీలు ఏమైనట్లు అని ప్రశ్నించారు. అభివృద్ధిపై దృష్టి సారించకుండా కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఎప్పుడో జరిగిన వాటిని బయటకు తీసి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీను అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. ఇలాంటి కక్ష రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు ఇవ్వాలి


పల్లా శ్రీనివాస్ యాదవ్‌తో వీరభద్రగౌడ్

ఆలూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : పార్టీ కోసం కష్టపడిన వారి సేవలను పరిగణలోకి తీసుకొనే నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్‌ను కలసి కోరినట్లు ఆలూరు టీడీపీ ఇన్‌చార్జీ వీరభద్ర గౌడ్ తెలిపారు. శనివారం మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.

స్వచ్ఛాంధ్ర కోసం పాటుపడదాం


పత్తికొండలో ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు


మాచాపురంలో చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో


వెల్దుర్తిలో ర్యాలీ చేస్తున్న అధికారులు

పత్తికొండ టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని, స్వచ్ఛత ఆంధ్రప్రదేశ్ కోసం పాటు పడుదామని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని స్వచ్ఛ భారత్- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక కర్నూలు రోడ్డు నుంచి శ్మశాన వాటిక వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో భరత్ నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే స్వచ్ఛ ఆంధ్రకు కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఇళ్ల ముందు చెత్తను పారవేయకుండా చెత్త బుట్టల్లో తడి పొడి చెత్తను వేరు చేసి గ్రామ పంచాయితీ సిబ్బంది వచ్చే చెత్త వాహనాల్లో వేయాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాంబ శివారెడ్డి, రామానాయుడు, చదువుల సుధాకర్, ఎంపీడీవో సువర్ణలత, గ్రామ పంచాయతీ ఈవో నరసింహులు, డీఎల్‌డీవో అనురాధ, మేజర్‌గ్రామ పంచాయతీ సర్పంచ్ కొమ్ముదీపిక, ఈవో నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర: మద్దికెర గ్రామంలో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్రపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జడ్పీటీసీ డి. మురళిధర్ రెడ్డి, సర్పంచ్ బండారు సుహాసిని, టీడీపీ నాయకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, హౌసింగ్ ఏఈ ఉమాకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మయాంక్ ఉన్నారు.

దేవనకొండ: గ్రామాలలోని ప్రజలు స్వచ్ఛత ప్రమాణాలు పాటించి, సేకరించిన చెత్తతో సంపద సృష్టించేలా ప్రతి ఒక్కరు చుడాలని ఎంపీడీవో సూర్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళీమోహన్ అన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనవారం మాచాపురం గ్రామంలో ఇంటింటికి చెత్తబుట్టలను పంపిణీ చేశారు కార్యదర్శి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు: చెత్తరహిత గ్రామంగా చేసేందుకు ప్రజలు సహకరించాలని ఆలూరు సర్పంచ్ అరుణదేవి, ఈవోపీఆర్డీ ప్రభాకర్ రావ్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆలూరు పట్టణంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యాక్రమాన్ని నిర్వహించారు.

వెల్దుర్తి టౌన్: ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు చుట్టు పక్కల ప్రాంతాలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాజీ ఎంపీపీ టీడీపీ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్‌గౌడు అన్నారు. శనివారం స్వచ్ఛ దివస్ - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనాథ్ ఆధ్వర్యంలో స్థానిక చెత్త సంపద కేంద్రం వద్ద ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బలరాం, తెలుగు యువత అధ్యక్షుడు సుధాకర్‌గౌడు ఉన్నారు.

ఆదోని టౌన్: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ కమిషనర్ కృష్ణ తెలిపారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పథకంలో భాగమైన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం కింద పట్టణంలోని రాంజల రోడ్డు, పాత ఫ్లై ఓవర్, హవన్న పేట్, షరాఫ్ బజార్, టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో శనివారం పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు సమావేశం ఏర్పాటు చేసి, మునిసిపల్ చైర్‌పర్సన్ వాల్మీకీ శాంత ఆధ్వర్యంలో తడిచెత్త, పొడి చెత్త హానికర చెత్తల గురించి వివరిస్తూ, వాటిని వేరు చేసే విధానం గురించి విద్యార్థులకు వివరించారు. పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో అందిస్తున్న భోజనం పై మహిళలను అడిగి తెలుసుకున్నారు.

ఆస్పరి: మండల కేంద్రం ఆస్పరిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం మండల అధికారులు చేపట్టారు. తహసీల్దార్ డీఎల్‌పీవో, ఎంపీడీవో జిల్లా పరిషత్ కార్యాలయాల ఆవరణలో చెత్తను తొలగించారు. పిచ్చి మొక్కలను దహనం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేపట్టాలని డీఎల్పీవో వీరభద్రప్ప, తహసీల్దార్ రామేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో గీతావాణి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజయ భాను, రీ సర్వే భీమేష్, కార్యదర్శులు విజయరాజు పాల్గొన్నారు.


ఆదోని అగ్రికల్చర్: ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు


ఆస్పరి కార్యాలయాల ఆవరణలో చెత్తను తొలగిస్తున్న అధికారులు

ఆదోని అగ్రికల్చర్: పరిసరాల పరిశుభ్రతతోనే అందరం ఆరోగ్యంగా ఉంటామని తుంగభద్ర ప్రాజెక్ట్ దిగువ కాలువ కార్యాలయం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శైలేశ్వర స్వామి శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయం ఆవరణలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం ఉద్యోగులతో ప్రతిజ్ఞ జయించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షఫీ ఉల్లా, సూపరింటెండెంట్ ఉషారాణి పాల్గొన్నారు.

చిప్పగిరి: పల్లెలు శుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటామని ఎంపీడీవో అల్లా ప్రకాష్, సర్పంచ్ గోవిందరాజులు, ఎంపీటీసీ రజిని అన్నారు. చిప్పగిరిలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బాలన్న, ప్రమీల, జనార్దన్ గౌడ్ పాల్గొన్నారు.

హొళగుంద: ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తడి, పొడి చెత్త వేరుచేసి రిక్షాలో వేసి చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో విజయలలితా శనివారం అన్నారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ అధ్యక్షతన స్వచ్ఛత హిసేవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నిజాముద్దీన్, ఎస్ఐ బాలనరసింహులు, ఈవోఆర్డీ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, పొంపపతి పాల్గొన్నారు.

బంగారు రథంపై ప్రహ్లాదరాయలు



బంగారు రథంపై ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు బంగారు రథంపై విహారించారు. శనివారం మాఘమాస తదియ శుభదినం సందర్భంగా మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో బృందావనానికి విశేష పూజలు నిర్వహించారు. బృందావనానికి సుప్రభాతం, నిర్మలవిసర్జనం, క్షీరాభిషేకం, విశేష పంచామృతాభిషేకం చేసి వెండి, బంగారు, వివిధ రకాలపుష్పాలు, పట్టు వస్త్రాలతో బృందావనాన్ని శోభాయమానంగా అలంకరించారు. పీఠాధిపతి మహామంగళహారతి ఇచ్చారు. విద్యుత్ దీపాల మధ్య స్వర్ణ రథంపై ప్రహ్లాదరాయలను అధిష్టించి ఆలయ ప్రాంగణం చుట్టూ ఊరేగించారు. అనంతరం ఉత్సవ మూర్తికి ఊంజల సేవ నిర్వహించారు. మఠం పీఠాధిపతులు భక్తులకు ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

దోమలు బాబోయ్..

• అనారోగ్యాలకు గురవుతున్న ప్రజలు

ఎమ్మిగనూరు రూరల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు దోమల కాటుకు గురవుతున్నారు. ముఖ్యంగా సిరాలదొడ్డి, కడివెళ్ల, కందనాతి, మసీదుపురం, మాస్‌మాన్‌దొడ్డి, గుడికల్లు, కె. తిమ్మాపురం, దైవందిన్నె, ఏనుగుబాల తదితర గ్రామాల్లో పంచాయతీ అధికారులు మురుగు కాలువలను శుభ్రం చేయించకపోవడంతో దోమలు ప్రబలుతున్నాయి. గ్రామీణులు దోమ కాటుకు గురై మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాలబారిన పడుతున్నారు. గ్రామాల పరిశుభ్రతకు పంచాయతీకి నిధులు వస్తున్నా ఆ నిధులు ఏమవుతున్నాయోననిఏ పనుల కోసం వాటిని ఖర్చు చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొందని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నా పంచాయతీ అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోకపోవడం దారుణమని అధికారుల తీరుపై ప్రజలు మండి పడుతున్నారు. అధికారులు స్పందించి ఆయా గ్రామాల్లోని మురుగు కాలువలను శుభ్రంచేసి దోమల మందును పిచికారి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కౌతాళంలో ఫాగింగ్



ఫాగింగ్ చేస్తున్న పంచాయతీ సిబ్బంది

కౌతాళం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం సాయంత్రం ఫాగింగ్ చేసినట్లు సర్పంచ్ పాల్‌దినకరన్, పంచాయతీ కార్యదర్శి శివప్ప తెలిపారు. దోమల వల్ల టైఫాయిడ్, మలేరియా వంటి రోగాలు రాకుండా ముందస్తు చర్యలుగా గ్రామం లో ఫాగింగ్ చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ కూడా నీరు నిల్వలేకుండా చూసుకోవాలని తెలిపారు. వీటి వల్ల దోమలు నిల్వ ఉండే అవకాశం లేదన్నారు.

నాగలదిన్నె చెక్ పోస్టు వద్ద తనిఖీలు



కోడిగుడ్ల వ్యాన్‌ను ఆపి విచారణ చేస్తున్న ఎస్ఐ

నందవరం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): తెలంగాణ- రాయలసీమలను అనుసంధానంగా ఉన్న నాగలదిన్నె బ్రిడ్జి దగ్గర ఎస్ఐ శ్రీనివాసులు శనివారం తనిఖీ చేపట్టారు. జిల్లాలో బర్డ్‌ఫ్లూ ఉందని తెలంగాణ నుంచైనా లేదా ఆంధ్రా నుంచైనా కోళ్ల గాని, కోడిగుడ్లు గాని సరాఫరా చేయరాదని హెచ్చరించారు. అలాగే తెలంగాణకు చెందిన వెటర్నరీ డాక్టర్ వరలక్ష్మీని పిలిపించి మాట్లాడారు. పరిస్థితి విషమంగా ఉందని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇటుకల బట్టీల యజమానులపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

ఎమ్మిగనూరు రూరల్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ఇటుకల బట్టీల యజమానులపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు విజయేంద్ర, వీరేష్, నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న ఇటుకల బట్టీల యజమానులు నిబంధనలకు వ్యతిరేకంగా బట్టీలను నడిపిస్తున్నారన్నారు. బట్టీల్లో పనిచేసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి చిన్నారులను తీసుకువచ్చి వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు. అక్కడ పనిచేసే కార్మికులకు కనీస సౌకర్యాలను కూడా కల్పించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారులకు పక్కనే ఇటుక బట్టీలను ఏర్పాటు చేయడంతో వాటి నుంచి వచ్చే పొగతో ఎంతో మంది ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యజమానులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

రచ్చమర్రిలో తాగునీటి ఎద్దడి

ఇబ్బంది పడుతున్న ప్రజలు

మంత్రాలయం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలం రచ్చమర్రి గ్రామంలో తాగునీటికి తీవ్ర ఎద్దడి ఏర్పడింది. తాగునీటి కోసం కొళాయిలు, గుమ్మెల వద్ద గంటల తరబడి వేచివుండి నీటిని పట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. పట్టించుకోవాల్సిన సర్పంచు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈనెల 18, 19న బంగారమ్మ దేవత గ్రామదేవర ఉత్సవాలు కావడంతో గుక్కెడు తాగునీటి కోసం తోపుడుబండ్లపై బిందెలు పెట్టుకుని తాగునీటిని తెచ్చుకుంటున్నారు. బీసీ,ఎస్సీ కాలనీలో తాగునీటి కోసం అవస్థలు పడుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తాగునీటి కోసం వృద్ధులు, పిల్లలు, మహిళలు నీటికోసం పడుతున్న



తోపుడు బండ్లతో నీరు తెచ్చుకుంటున్న చిన్నారులు



తాగునీటి కొళాయి వద్ద వేచి ఉన్న గ్రామస్థులు

కష్టాలు వర్ణనాతీతం. అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

తాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తా



గ్రామానికి తాగునీటి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తున్నాను. గ్రామదేవర ఉత్సవాలు కావడంతో గ్రామస్థులు అధికంగా నీరు వాడుతున్నారు. రెండు రోజులక్రితం విద్యుత్ మోటారు మరమ్మతులు ఉండడంతో నీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. తాగునీటి కోసం ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు చేయిస్తా.

- మేకల సుజాత సర్పంచు, రచ్చమర్రి

వ్యసనాలకు దూరంగా ఉండాలి: డీఎస్పీ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ ఉపేంద్రబాబు

పెద్దకడుబూరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ ఉపేంద్రబాబు అన్నారు. శనివారం పెద్దకడుబూరులోని మోడల్‌స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిదశ నుంచే ఓ లక్ష్యాన్ని ఎన్నుకొని దాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా డగ్స్, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలకు దూరంగా ఉన్నప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రమ శిక్షణతో చదివినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నిరంజన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రంగన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

కౌతాళం ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని బుదుములదొడ్డి, ఎరిగేరి పులిగట్టు, అగసలదిన్నె ఆంజనేయస్వామి దేవాలయాల్లో శనివారం అర్చకులు ప్రత్యేక ఫలపుష్పాలతో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బుదుములదొడ్డి ఆంజనేయస్వామికి ఆకు పూజ చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

జీవో 98 ప్రకారం ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి



కలెక్టర్‌కు సమస్యలు విన్నవిస్తున్న జీడీపీ ముంపు బాధితులు

గోనెగండ్ల, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): గాజులదిన్నె ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు జీవో నెం 98 ప్రకారం భూమికి బదులు భూమి, ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని ముంపుబాధితులు కోరారు. శనివారం గోనెగండ్లకు కలెక్టర్ రంజిత్ బాషా స్వచ్ఛఆంధ్ర కార్యక్రమానికి హాజరయ్యారు. గాజులదిన్నె ముంపుబాధితులు కలెక్టర్‌ను కలిసి తమ గోడును విన్నవించారు. న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతుల సంఘం నాయకులు నజీర్‌సాహెబ్, టీ. రమేష్‌నాయుడు, ముంపు రైతులు గొల్ల కౌలుట్లయ్య, వెంకటేశ్వరరెడ్డి, ఉప్పరి వెంకటేశ్వర్లు, ఉప్పరి నాగరాజు, వీరేష్, రైతులు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

గోనెగండ్ల, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): మండలస్థాయి అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని, వారిపై చర్యలు తీసుకోవాలని వైసీపీ బీసీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మురళీ నాయుడు కోరారు. శనివారం మండలానికి వచ్చిన కలెక్టర్ రంజిత్‌బాషాకు రాత మూలకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మురళీ నాయుడు మాట్లాడుతూ ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధు లను కాకుండా అధికారపార్టీ నాయకులను మాత్రమే ఆహ్వానించడం సరైన చర్యకాదన్నారు. కొంతకాలంగా అధికారులు ఎంపీటీసీ, వార్డు సభ్యులను విస్మరిస్తున్నారని ఆయన అన్నారు. ఈలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

గుంతలమయంగా రహదారి



రచ్చమర్రి వద్ద గుంతలు పడిన రోడ్డు

మంత్రాలయం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలంలోని ఆదోని రోడ్డులోని రచ్చమర్రి గ్రామం వద్ద రోడ్డు శిథిలావస్థకు చేరింది. గత ప్రభుత్వం నుంచి ప్రధాన రోడ్డుపై గుంతలు పడి రోడ్డు శిథిలావస్థకు చేరినా పట్టించుకునే వారే లేరు. బెంగుళూరు, బళ్లారి ఆదోని, రాయచూరు తదితర ప్రాంతాల నుంచి అధికంగా ఈ రోడ్డులో వాహనాలు రవాణా జరుగుతుంది. ఈ గుంతల రోడ్డును చూసి వాహనాల యజమానులు భయపడుతున్నారు. ఈ నెల 18న జరుగుతున్న గ్రామదేవర ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలివస్తుండటంతో ఈ గుంతలను పూడ్చి శిథిలావస్థకు చేరిన రోడ్డుకు మరమ్మతులు చేసి బాగు చేయాలని ప్రయాణీకులు, భక్తులు, గ్రామస్థులు కోరుతున్నారు.

ఆర్టీసీ బస్టాండు ఆధునికీకరణకు రూ.28.25 లక్షలు మంజూరు

• త్వరలో టెండర్లు
• రూపురేఖలు మారనున్న బస్టాండు



మంత్రాలయం ఆర్టీసీ బస్టాండు

మంత్రాలయం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): దక్షిణ భారతదేశంలో రెండో తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం ఆర్టీసీ బస్టాండు ఆధునీకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.28.25 లక్షలు మంజూరు చేసింది. పనులు చేపట్టేందుకు త్వరలో టెండర్లు పిలువనున్నారు. ఆర్టీసీ బస్టాండులో డార్మెంటరీస్, విశ్రాంతిగదులు, మెయింటెనెన్స్ , భక్తులకు అవసరమైన ఫ్యాన్లు, ఆధునీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత నెల 16న నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. టాయిలెట్లు, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, సీసీ కెమెరాలు, బస్సు ప్రాంగణంలో శుభ్రత, ఆధునీకరణమైన బోర్డులు భక్తులను ఆకర్షించే విధంగా రూపురేఖలు మార్చేందుకు ఈ నిధులు మంజూరు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. టెండరు పూర్తి కాగానే పనులు చేపడుతామన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

• మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి
• ఎమ్మిగనూరులో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్

ఎమ్మిగనూరు టౌన్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి సూచించారు. శనివారం స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పట్టణంలోని ముగతిపేటలో మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి, సిబ్బందితో కలసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన పెంచడం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి సిబ్బందికి ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఏఈ శరత్, మేనేజరు వరప్రసాద్, కౌన్సిలర్ రామదాసు గౌడ్, డీఈఈ నీరజ, రాజు నాయక్, సత్యన్నా, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దకడుబూరు: ప్రతి ఒక్కరూ స్వచ్ఛతకు కృషి చేసి స్వచ్ఛభారత్‌ను తీర్చిదిద్దాలని ఎంపీడీవో నాగరాజుస్వామి, ఈవోపీడీఆర్ జయరాముడు అన్నారు. శనివారం పెద్దకడుబూరులోని విద్యార్థులతో స్వచ్ఛ భారత్‌పై ర్యాలీ నిర్వహించి మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తడి, పొడి చెత్తలను వేర్వేరుగా వేయాలన్నారు. హోటళ్లు, దుకాణాల్లో గ్లాసులు, పేట్లను రోడ్లపై వేయరాదన్నారు. పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మిగనూరు పార్క్‌లో చెత్తను ఎత్తుతున్న కమిషనర్, సిబ్బంది

నందవరం: నందవరం మండలంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎంపీడీవో పుల్లయ్య, ఈవోపీఆర్డీ సందీప్, ఏవో కృష్ణమూర్తి, వీఆర్వో ముగతి రాఘవేంద్ర, ముగతి శేఖర్, కొండన్న పాల్గొన్నారు.





నందవరంలో స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న ఎంపీడీవో, అధికారులు, పెద్దకడుబూరులో విద్యార్థుల మానవహారం

వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలి

• ముస్లింల ర్యాలీ
• మద్దతు తెలిపిన వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు

ఎమ్మిగనూరు టౌన్,ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలని ముస్లిం మతపెద్దలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ శనివారం ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో జామియా మసీదు నుంచి ర్యాలీగా వచ్చి సోమప్ప సర్కిల్‌లో నిరసన ప్రదర్శన చేశారు. ర్యాలీకి ప్రజా సంఘాలు, వైఎస్ఆర్‌సీపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఖాసింబేగ్, నజీర్, ఖాసీంవలీ మాట్లాడుతూ ముస్లింలను దగా చేసే బిల్లులోని ఆరు ఏమిట్‌మెంట్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలి, వక్ఫ్ భూముల పరిరక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకోరావాలన్నారు. ముస్లింలకు తీవ్రంగా నష్టం కలిగించే బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రియాజ్ అహ్మద్, రంగన్న, మున్నా, బాషా పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ముస్లింలు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు

అధికారుల వైఖరి మారడం లేదు: ఏపీటీఎఫ్

మంత్రాలయం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మారిన విద్యారంగంపై అధికారుల వైఖరి మారడం లేదని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మం త్రాలయం మండలంలోని తుంగభద్ర ఉన్నతపాఠశాలలో క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు మీటింగ్ అని చెప్పి 6 గంటల వరకు ఫేషియల్ హాజరు వేయకుండా లాక్ చేయడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లే ఉపాధ్యా యులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రంలోని ఉన్నతాధికారులు ఉపాధ్యాయులను వేధించడం మానుకోవాలని కోరారు. ఈలాగే కొనసాగితే ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు రంగన్న, సుధాకర్ బాబు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

కాలువపై అక్రమ నిర్మాణాలు కడితే చర్యలు

పత్తికొండ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కాలువలపై అక్రమ కట్టడాలు కడితే చర్యలు తప్పవని ఈవో నరసింహులు హెచ్చరించారు. పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో శనివారం కాలువలపై అక్రమకట్టడాలను అయన పరిశీలించారు. పట్టణం విస్తరించడంతో మురుగునీరు వెళ్లేందుకు అంబేడ్కర్ సర్కిల్ నుంచి ఆదోని దారి వరకు నూతనంగా మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. అయితే దుకాణదారులు, ఇంటి యజమానులు నూతనంగా నిర్మించిన మురుగు కాలువలపై కట్టడాలు చేపడుతున్నారన్నారు. వాటిని వెంటనే కూల్చివేయాలని, లేనిపక్షంలో తామే కూల్చివేస్తామని హెచ్చరించారు.

మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలి

ఆదోని రూరల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి) : మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం నాయకులు బాషా, పాండురంగ, గాదిలింగప్ప ప్రభుత్వాన్ని కోరారు. రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం హనవాళ్ మిర్చి రైతులతో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ, ఖరీఫ్‌లో మిర్చి వేసిన రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టాలపాలయ్యారని, అదేవిధంగా వాతావరణ కాలుష్యంతో మిర్చి పంటకు తెగుళ్లు వచ్చి పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. కాబట్టి మిర్చి రైతులను కోరారు.

గురుజాలలో టెంకాయల వేలం



వేలంలో మాట్లాడుతున్న ఈవో రమేష్

నందవరం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గురుజాల రామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఆలయ నిర్వాహణాధికారి రమేష్ ఆధ్వర్యంలో టెంకాయల వేలం నిర్వహించారు. ఆరుగురు వేలందారులు పాల్గొన్నారు. చివరిగా మల్లికార్జున రూ. 1.38లక్షలకు వేలం దక్కించుకున్నట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివారెడ్డి, సిబ్బంది, పాటదారులు పాల్గొన్నారు.

ఘనంగా నలకదొడ్డిలో ఉరుసు

పత్తికొండ టౌన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నలకదొడ్డి గ్రామంలో మస్తానయ్య స్వామి ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శనివారం ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకుని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, టిడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, టీడీపీ తెలుగు యువత అధికార ప్రతినిధి బత్తిన లోక్‌నాథ్, యువ నాయకులు బత్తిన రాజశేఖర్‌ల మస్తానయ్య స్వామి దర్గాలో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.



దర్గాలో పూజలు చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే